teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 198 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 14 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు బిగ్ అప్డేట్

### స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ తేదీల అనౌన్స్



తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు విద్యాశాఖ బిగ్ అప్డేట్ ఇచ్చింది. స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ తేదీలను అనౌన్స్ చేసింది. జిల్లాల వారీగా అభ్యర్థులకు విద్యాశాఖ తేదీలను ప్రకటించింది. 2024 నవంబర్ 20వ తేదీ నుండి 2024, నవంబర్ 22వ తేదీ వరకు

మిగతా 2 లో

# కాలుష్య కోరల నడుమ బిట్స్ విద్యార్థులు



## వాయు, శబ్ద కాలుష్యాల మధ్య బిట్స్ పాఠశాల విద్యార్థులు

ప్రస్తుత సమాజంలో ఎక్కడ చూసిన విద్య పూర్తిగా వ్యాపారంగా మారిన సంకేతాలే దర్శనమిస్తున్నాయి. ఒక్కో చోట ఒక్కో రకంగా మా విద్యాసంస్థలో అది నేర్పిస్తాం.. ఇది నేర్పిస్తాం.. అంటూ ప్రకటనలు చేపించుకుంటూ మరీ ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను చేర్పించుకొనుటకు ప్రయత్నాలు చేస్తూ తద్వారా ఎక్కువ సొమ్మును పిల్లల తల్లిదండ్రుల నుండి వసూల్ చేయడమే ధ్యేయంగా సాగుతున్నాయి చాలావరకు పాఠశాలలు. ఈ నేపథ్యంలో విద్యా బోధన నాణ్యత అటు ఉంచితే.. అట్టి విద్యా సంస్థల్లోని పరిసర ప్రాంతాలను.. వారు పిల్లలకు కల్పించే ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పరిశీలించకుండా, అవ్వి కూడా పిల్లల భవిష్యత్ పై ప్రతికూలంగానో.. అనుకూలంగానో ప్రభావాన్ని చూపుతాయని తల్లిదండ్రులుగా ఆలోచించకుండా.. చేర్పించేస్తున్నారు.. అదేదో మా స్టేటస్ కి తగ్గ పాఠశాలలో చేర్పించేశాం అన్నట్లుగా, మరీ మానసిక ఉల్లాసం, స్వచ్ఛమైన గాలి, వెంటిలేషన్, ప్రమాదపు సంకేతాలు అనగా పాఠశాలల చుట్టూ పక్కల పరిసరాల్లో ఉన్నాయా లేదా అని పట్టించుకున్నారా.. పాఠశాలల పేరును చూసి చేరిపించడమే తల్లిదండ్రుల బాధ్యతా..? ఆరోగ్యమే మహాభాగ్యం అనే సామెత గుర్తుచేసుకోండి ప్రతీ తల్లిదండ్రి, ముందు వెనుక చూడకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల మీ పిల్లల్ని మీరే ప్రమాదంలో పడేసినట్టే మరీ తస్మాత్ జాగ్రత్త.



2



పాఠశాల పక్కనే ఉన్న పెట్రోల్ బంకు.. దాని ముందు మరియు పాఠశాల ముందు ఆగి ఉన్న హెవీ వాహికల్స్

- ప్రమాదంలో " ప్రశ్నార్థకంగా" పిల్లల ఆరోగ్యం
- చుట్టూ రసాయనాల ఆదారిత పంటలు.. గాల్లో వ్యాప్తి
- గోడకు ఆనుకొని పెట్రోల్ బంక్.. ప్రమాదం ఏర్పడితే భారీ నష్టమే
- 50 మీటర్లలో వైన్స్ షాప్స్.. పక్కకే కల్లు మండువాలు
- పత్తి మిల్లు దూది పింజలు, టింబర్ డిపోల చెక్క పొట్టు
- రోడ్డు పక్కకే స్కూల్ వ్యాన్లు.. ప్రమాదాలకు అవకాశం
- అనుమతులు ఇచ్చిందెవరు అధికారులా.. అక్రమార్కులా..?
- విద్యార్థుల ఆరోగ్యం దృశ్యా చర్యలు తప్పనిసరి : స్థానికులు

హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో (హుజురాబాద్ రోడ్డుకు) ఉన్న బిట్స్ పాఠశాల పరిసర ప్రాంతాలు విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని అక్కడి చుట్టు పక్కల పరిసర ప్రాంతాల ద్వారా అర్థం అవుతున్నది. ఇట్టి పాఠశాల చుట్టూ ఉన్న వాతావరణ పరిస్థితులు విద్యార్థుల ఆరోగ్యానికి, మానసిక పరిస్థితులకు, భౌతిక ప్రమాదాలకు హానికరంగా ఉన్నాయని స్థానికులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తూ.. అనుమతులు ఇచ్చిన అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- పరకాల, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్)



## హైదారాబాద్లో పర్యటించనున్న భారత రాష్ట్రపతి

### సంబంధించిన ఏర్పాట్లలో బిజీగా చీఫ్ సెక్రటరీ

### అధికారులకు ఉత్తర్వులు సైతం జారీ

హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఈ నెల 21, 22 తేదీల్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదారాబాద్ లో పర్యటించనున్నారు. ఈ క్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి అందుకు సంబంధించిన ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఉత్తర్వులు సైతం జారీ చేశారు. ద్రౌపది ముర్ము నగరంలో పర్యటన ఉన్నందున

మిగతా 2 లో

# బుల్డోజర్ల చర్యను తప్పుపట్టిన సుప్రీంకోర్టు

### నిందితులపై, దోషులపై బుల్డోజర్ చర్యలు తీసుకోలేం

### బుల్డోజర్ చర్యను కూడా నిషేధించిన కోర్టు

బుల్డోజర్లను ఉపయోగించే ప్రభుత్వాల చర్యను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. బుధవారం తీర్పును వెలువరిస్తూ, నిబంధనలను పాటించకుండా నిందితులపై లేదా దోషులపై బుల్డోజర్ చర్యలు తీసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. బుల్డోజర్ చర్యను కూడా కోర్టు నిషేధించింది. కోర్టు తన నిర్ణయంలో అధికారులకు కూడా కఠిన ఆదేశాలు జారీ చేసింది.

న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): తప్పు చేస్తే జేబులోంచి జరిమానా చెల్లించాల్సి ఉంటుందని కోర్టు పేర్కొంది. రాష్ట్రం, అధికారులు ఏకపక్షంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. నిందితుల లేదా దోషుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం యథేచ్ఛగా ఉల్లంఘించినప్పుడు, పరిహారం ఇవ్వాలి. ప్రభుత్వాల ఇష్టారాజ్యాన్ని కఠిన చట్టాలతోనే ఎదుర్కోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రభుత్వ అధికారాలను దుర్వినియోగం చేయడాన్ని మన రాజ్యాంగం

మిగతా 2 లో






## పోలీసుల "విచ్చలవిడిగా" ఈ- చలాన్ల బాదుడు

- నిత్యవసర సరుకులు తీసుకునే కొద్దీ సమయంలోనే ఫొటోస్
- ఫొటోలు తీసామా టార్గెట్ పూర్తి చేశామా అన్నరీతిలో తీరు
- ట్రాఫిక్ పరిష్కరించకుండా రోడ్లపైనే ఫొటోస్ తీస్తే ఎలా.!
- పార్కింగ్ పై అవగాహన కల్పించకుండా ఫైన్స్ వేయడమేంటి
- నేరేడుచర్ల పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- పోలీసుల అత్యుత్సాహానికి అడ్డుకట్ట వేయాలి: స్థానికులు

.. వివరాలు 2లో





## దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో జన్ ఔషధి కేంద్రాల ప్రారంభం

న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్లలో 18 ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలను అంకితం చేశారు. 12 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీహార్లోని దర్భంగా

మిగతా 2 లో

## ఇకపై ఎస్ఎస్సీ పరీక్షల ఫీజు స్వయంగా చెల్లింపులు ఆన్లైన్లోనే



2

- చలానా విధానాన్ని రద్దు చేసినట్లు ప్రకటన జారీ
- పరీక్షల విభాగం సంచాలకుడు ఎ.కృష్ణారావు వెల్లడి

## నగరం నడిబొడ్డున 6 ఫ్లైఓవర్లు, 4 అండర్ పాసులు

### కేబీఆర్ పార్కు చుట్టూ నిర్మాణానికి సర్కారు ముందడుగు

హైదరాబాద్, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న కేబీఆర్ పార్కు చుట్టూ 6 ఫ్లైఓవర్లు, 4 అండర్ పాసుల నిర్మాణానికి సర్కారు మరో ముందడుగు వేయనుంది. నెల రోజుల్లో టెండర్లు పిలవడానికి కసరత్తు చేస్తోంది. ఫ్లైఓవర్లు, అండర్ పాసుల నిర్మాణానికయ్యే రూ.826 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే. కేబీఆర్ పార్కు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించడంతో పాటు

మిగతా 2 లో





2


## పట్టాలెక్కనున్న హైడ్రోజన్ శక్తితో నడిచే రైలు

- డిసెంబర్లో ఆవిష్కరించేందుకు సిద్ధమైన రైల్వేస్
- భారతీయ రైల్వేకు ప్రధాన మైలురాయి కానున్న ఈ రైలు

# కాలుష్య కోరల నడుమ "బిట్స్" విద్యార్థులు




పరకాల, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో (హుజురాబాద్ రోడ్డుకు) ఉన్న బిట్స్ పాఠశాల పరిసర ప్రాంతాలు విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని అక్కడి చుట్టు పక్కల పరిసర ప్రాంతాల ద్వారా అర్థం అవుతున్నది. ఇట్టి పాఠశాల చుట్టూ ఉన్న వాతావరణ పరిస్థితులు విద్యార్థుల ఆరోగ్యానికి, మానసిక పరిస్థితులకు, భౌతిక ప్రమాదాలకు హానికరంగా ఉన్నాయని స్థానికులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తూ.. అనుమతులు ఇచ్చిన అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బిట్స్ పాఠశాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలిస్తే.. పాఠశాల చుట్టూ వాయు మరియు శబ్ద కాలుష్యం అధికంగా ఉందినేది స్పష్టంగా తెలుస్తుంది. పాఠశాల గోడ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ నుండి ఎప్పుడూ కూడా శబ్దాలు రావడం, అంతే కాక బంకులో ఎప్పుడు అధిక మొత్తంలో పెట్రోల్ నిల్వ ఉంటుంది అనుకోని ప్రమాదం ఏర్పడితే.. పాఠశాలకు కనీసం సుమారు 10 మీటర్ల దూరం కూడా లేకపోవడంతో జరిగే నష్టం ఆలోచనకు కూడా అందదు మరియు సుమారు 50 మీటర్ల దూరంలోనే వైన్స్ షాప్స్, పాఠశాలకు రెండు వైపులా తాటి కల్లు మండువాలు ప్రతికూల ఆలోచనలకు దారితీసేవిగా ఉండగా, సుమారుగా మరో 100 మీటర్లలోపు ఉన్న పెద్ద పత్తి మిల్లు, అక్కడికి వచ్చే బారులు తీరిన వాహనాల నుండి మరియు మిల్లులో పత్తి ప్రాసెసింగ్ సందర్భాల్లో గాల్లోకి లేచే దూది పింజలు సమీపంలోని అక్కడి పిల్లల్లోనే కాదు సిబ్బందికి కూడా శ్వాసకోశ సంబంధిత



పాఠశాల ముందు మెయిన్ రోడ్డు పక్కనే పార్కింగ్ చేయబడ్డ స్కూల్ వ్యాన్లు

అనారోగ్యాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. కాస్త దూరంలోనే గాల్లోకి లేచే టింబర్ డిపో ద్వారా వెలువడే చెక్క పొట్టు, మెయిన్ రోడ్డు పక్కనే పాఠశాల ఉండడంతో తీవ్ర శబ్ద కాలుష్యం, పెట్రోల్ బంకు ముందు హెవీ వెహికల్స్ పార్కింగ్ మరియు పాఠశాల ముందు మెయిన్ రోడ్డుకు ఆనుకోని స్కూల్ వ్యాన్స్ పార్కింగ్ చేస్తుండడంతో బంకు నుండి బయటకు వచ్చే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించకుండా ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాలు కూడా ఉన్నాయి. ఇవ్వే ప్రమాదకంగా గోచరిస్తుంటే.. పాఠశాల చుట్టూ ఎక్కువగా రసాయనిక ఎరువుల (ఉపయోగించే) ఆధారిత మిర్చి, పత్తి పంటలు అతి దగ్గరలోనే చుట్టూ ఉన్నాయి. ఈ రసాయనాలు వాయు ద్వారా పాఠశాల పరిసరాల్లోకి చేరి విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశాలు లేకపోలేదు, అలానే జరిగితే కలిగే నష్టం ఎవరూ ఊహించలేనిది. ఇట్టి పాఠశాలకు చుట్టూ ఉన్న అన్ని పరిస్థితులు కూడా పాఠశాల పిల్లలను భయంకర మానసికంగానూ, ఆరోగ్యపరంగానూ ప్రమాదంలో పడేసే విధంగానే ఉండడం గమనార్హం. ఇది ఇలా ఉంటే ఈ పాఠశాలకు అనుమతులు అధికారులు ఎలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు స్థానిక ప్రజానీకం. అనుమతులు ఇచ్చే సందర్భంలో అధికారులు నిద్రమత్తులో ఉన్నారా.. లేక అమ్ముడుపోయారా అంటూ ప్రశ్నిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక పిల్లల ఆరోగ్యమన్నా.. పిల్లల భవిష్యత్ అన్నా ఇంత నిర్లక్ష్యమా అంటూ మండిపడుతున్నారు ప్రజలు. ఈ పరిస్థితుల వల్ల.. సంభవించు మరియు సంభవించే పరిస్థితులతో పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బాధ్యతారాహిత్యంగా, వ్యాపారమే ధ్యేయంగా వ్యవహరిస్తున్న పాఠశాల యాజమాన్యంపై మరియు తూతూ మంత్రంగా వ్యవహరిస్తూ ఇట్టి పాఠశాలకు అనుమతులను ఇచ్చి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విద్యార్థులను ప్రమాదంలో పడేసిన సంబంధిత అన్ని విభాగాల అధికారులపై తక్షణమే తగు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




సర్కిల్స్ - టింబర్ డిపోలు.. ఎల్లో ఆర్రోస్ - తాటి కల్లు మండువాలు
పింక్ ఆరో - పెట్రోల్ బంక్
వైట్ కలర్ లాంగ్ లైన్స్ - స్కూల్ వాహనాల పార్కింగ్ ఏరియా మరియు బంక్ ముందు హెవీ వెహికల్స్ పార్కింగ్, పక్కనే మెయిన్ రోడ్డు (ఇక పంట భూములు కనిపిస్తూనే ఉన్నాయి)

ఇది గూగుల్ మ్యాప్ ద్వారా సేకరించిన నమూనా


## డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు బిగ్ అప్డేట్

**మొదటి పేజీ తరువాయి**

సర్టిఫికేట్ రీ వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపింది. హైదరాబాద్‌లోని దోమలగూడ ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో సర్టిఫికేట్ రీ వెరిఫికేషన్ ప్రాసెస్ జరగనుంది. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల ధృవ పత్రాల పరిశీలన జరుగుతోందని తెలిపింది. సర్టిఫికేట్ రీ వెరిఫికేషన్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్ తీసుకురావాలని ఆదేశించింది. ఏదైనా సమస్యలు ఉంటే సంబంధింత అధికారులను సంప్రదించాలని విద్యాశాఖ అభ్యర్థులకు సూచించింది. కాగా, తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విద్యాశాఖ నిర్వహించిన డీఎస్సీ-2024 ఫలితాలు సెప్టెంబరు 30న విడుదల అయ్యాయి. డీఎస్సీకి సెలక్ట్ అయిన అభ్యర్థులకు 2024, అక్టోబరు 1 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు సర్టిఫికేషన్ జరిగిన విషయం తెలిసిందే. డీఎస్సీకి ఎంపికైన టీచర్లకు సీఎం రేవంత్ రెడ్డి 2024, అక్టోబర్ 9వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేశారు.

## నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం

### కౌన్సిల్ మెడికల్ అధ్యయనం ప్రకారం డయాబెటిస్ 10.1 కోట్లు




న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన ప్రజారోగ్య సవాలు మధుమేహం గురించి అవగాహన పెంచడానికి ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ప్రతి సంవత్సరం, మధుమేహం నివారణ, ముందస్తు రోగనిర్ధారణ, సమర్థవంతమైన నిర్వహణ మరియు సంరక్షణకు సమానమైన ప్రాప్యతలో సమగ్ర చర్య యొక్క తక్షణ అవసరాన్ని హైలైట్ చేయడానికి ఈ రోజును పాటిస్తారు. ఈ సంవత్సరానికి సంబంధించిన థీమ్ బ్రేకింగ్ బారియర్స్, బ్రిడ్జింగ్ గ్యాప్స్, ఇది డయాబెటిస్ కేర్‌లో అడ్డంకులను అధిగమించడానికి మరియు మధుమేహంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి అధిక-నాణ్యత, సరసమైన చికిత్స అందుబాటులో ఉండేలా సామూహిక నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇది ఆరోగ్య సంరక్షణలో చేరికను ప్రోత్సహిస్తుంది, సంరక్షణలో అసమానతలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు మరియు సంఘాల మధ్య సహకారాన్ని నొక్కి చెబుతుంది. మధుమేహం ప్రమాద కారకాలను తగ్గించడమే కాకుండా, ఆ పరిస్థితితో జీవించే వారికి నిరంతర మద్దతును అందించడానికి ఏకీకృత విధానం కోసం థీమ్ పిలుపునిచ్చింది. మధుమేహం అనేది ప్యాంక్రియాస్ ద్వారా తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేకపోవడం వల్ల ఏర్పడే దీర్ఘకాలిక పరిస్థితి. 2023లో ప్రచురించబడిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, భారతదేశంలో డయాబెటిస్ ప్రాబల్యం 10.1 కోట్లు.

## పోలీసుల "విచ్చలవిడిగా" ఈ- చలాన్ల బాదుడు




నేరేడుచర్ల, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల పోలీసులు ద్విచక్ర వాహనదారులపై విరుచుకుపడుతున్నారంటూ స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. చేతిలో ట్యాబ్ ఉందిగా మాకేమి అడ్డు అన్న చందాన వాహనదారులపై చాలాన్ల మోత మొగిస్తున్నారు. నేరేడుచర్ల మండల కేంద్రంలోని దుకాణ సముదాయం ముందు బైక్ పార్క్ చేసి నిత్యవసర సరుకులు తీసుకునే కొద్దీ పాటి సమయంలోనే తమ ఫోన్ కెమెరాలు క్లిక్ మనిపించి జరిమానాలు వేస్తున్నారు. సామాన్యులకు ఆన్లైన్లో వేలకు వేలు జరిమానాలు విధిస్తున్నారు. మండల పరిధిలో ఇప్పటికే వేలల్లో చలాన్లు, జరిమానాలు విధించారని పుర ప్రజలు వాపోతున్నారు. పార్కింగ్లో పెట్టిన వాహనదారులకు ఫైన్ వేయడంలో ఉన్న ధ్యాస రోడ్లకు అడ్డంగా పెట్టె తోపుడు బండ్లు, రోడ్లపైనే వెలుస్తున్న పలు దుకాణాలు, రోడ్డు ట్రాఫిక్ క్లియరెన్స్ మీద లేదని పలువురు స్థానికులు అంటున్నారు. కనీసం నో పార్కింగ్ పై అవగాహన కల్పించకుండా చలనాలు వేయడం ఏమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ట్రిపుల్ రైడ్స్, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై జరిమానాలు విధిస్తే తప్పేమీ లేదని, పార్కింగ్ పేరిట అడ్డగోలుగా చలాన్లు వేస్తున్నారని వాహనదారులు పేర్కొంటున్నారు. ప్రతిరోజూ వివిధ ప్రాంతాలకు కూలీ పనుల వెళ్లేవారకి, సామాన్యులకు ఈ జరిమానాలు భారంగా మారుతున్నాయి. గతంలో రశీదుల ద్వారా జరిమానాలు విధించేవారు. ప్రస్తుతం కెమెరాలో ఫొటో కొట్టి ఆన్లైన్లో ఫైన్లు వేస్తున్నారు. ఉన్నతాధికారులు నేరేడుచర్ల పోలీసుల అత్యుత్సాహానికి అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

### అదుపు తప్పి బోల్తా పడ్డ రైలులో 11 బోగీలు



పెద్దపల్లి, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): పెద్దపల్లి జిల్లా రాఘవాపూర్‌లో మంగళవారం అర్ధరాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. కర్ణాటకలోని బల్లారి నుంచి యూపీలోని ఘజియాబాద్‌కు స్టీల్‌లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలులో 11 బోగీలు అదుపు తప్పి బోల్తా పడ్డాయి. రాఘవాపూర్ సమీపంలోని కన్నాల రైల్వే గేటుకు కొద్ది దూరంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో లోలో పైలట్, గార్డు సురక్షితంగా బయటప డ్డారు. 44 బోగీలతో వెళ్తున్న ఈ గూడ్స్ రైలు అధిక లోడ్ వల్లే పట్టాలు తప్పినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల మూడు ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. దీంతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు ఖాజీపేట %-% బల్లార్షా మార్గంలో వెళ్లాల్సిన పలు రైళ్లను ఆయా స్టేషన్ల వద్ద నిలిపివేశారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే పెద్దపల్లి స్టేషన్‌లో సంపర్క్ క్రాంతి, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లను నిలిపివేశారు. అలాగే బిజిగిరి షరీఫ్ దగ్గర నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపివేశారు.అనంతరం ఘటనాస్థలి వద్ద మరమ్మతు పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాల పునరుద్ధరణ, బోల్తా పడిన బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను ప్రారంభించేందుకు 24 గంటల సమయం పట్టే అవకాశం ఉంది.

**31 రైళ్లు రద్దు**

గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో 31 రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. 10కి పైగా రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. నర్సాపూర్-సికింద్రాబాద్, సికింద్రాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్, సికింద్రాబాద్-కాగజ్‌నగర్, కాజీపేట-సిర్పూర్ టౌన్, సిర్పూర్ టౌన్-కరీంనగర్, కరీంనగర్-బోధన్, సిర్పూర్ టౌన్-భద్రాచలం రోడ్, భద్రాచలం రోడ్-బల్లార్షా, బల్లార్షా-కాజీపేట, యశ్వంత్‌పూర్-ముజఫర్ పూర్, కాచిగూడ-నాగర్‌సోల్, కాచిగూడ-కరీంనగర్, సికింద్రాబాద్-రామేశ్వరం, సికింద్రాబాద్-తిరుపతి, ఆదిలాబాద్-పర్లి, అకోలా-పూర్ణ, ఆదిలాబాద్-నాందేడ్, నిజామాబాద్-కాచిగూడ, గుంతకల్లు-బోధన్ రైళ్లను రద్దు చేసింది.

**కేంద్రమంత్రి ఆరా**

రైలు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణమే ట్రాక్‌ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

## నగరం నడిబొడ్డున 6 ఫ్లైఓవర్లు, 4 అండర్ పాసులు

**మొదటి పేజీ తరువాయి**

హైటెక్ సిటీ, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి మార్గాల్లో వెళ్లేవారికి ఉపశమనం లభించే అవకాశముంది.

**డీపీఆర్ స్క్రూటినీ తర్వాత సర్కారుకు కన్సల్టెన్సీ రిపోర్టు**

కేబీఆర్ పార్కు చుట్టూ 6 ఫ్లైఓవర్లు, 4 అండర్ పాసులను నిర్మించడానికి రెండు ప్యాకేజీల్లో రూ.826 కోట్లకు డీపీఆర్ తయారుచేశారు. డీపీఆర్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, డీపీఆర్‌కు సంబంధించిన ఆర్థికపరమైన అంశాలపై స్క్రూటినీ చేయడానికి 'ఎయిటీస్' అనే కన్సల్టెన్సీని నియమించారు. రెండు ప్యాకేజీల్లోని జంక్షన్ల అభివృద్ధిలో భాగంగా చేపట్టనున్న ఫ్లైఓవర్లు, అండర్ పాసులకు సరైన విధానంలో అంచనాలు తయారు చేశారా? ఏమైనా పొరపాట్లు జరిగాయా? అనే విషయాలపై కన్సల్టెన్సీ ప్రభుత్వానికి నివేదిక అందజేయనుంది. ఆ రిపోర్టుపై జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు చర్చించడంతో పాటు సర్కారు దృష్టికి తీసుకెళ్లి నెలరోజుల్లో ఇంజినీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్(ఈపీసీ) విధానంలో జీహెచ్ఎంసీ టెండర్ నోటిఫికేషన్ ఇవ్వనుంది.

**అన్ని పనులు కాంట్రాక్టరే**

ఈపీసీ టెండర్ల ద్వారా ఎంపికైన కాంట్రాక్టరే ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు చేయాల్సి ఉంటుంది. ముందుగా ప్రాజెక్టుకు సంబంధించిన ఏరియాలో సర్వే చేయడంతో పాటు డిజైన్ తయారు చేయాలి. ఆ తర్వాత సాయిల్ టెస్టులు, అనంతరం ప్రాజెక్టు పనులు చేపట్టాల్సి ఉంటుంది. అందుకు ముందు కాంట్రాక్టర్ రూపొందించిన డిజైన్‌ను జీహెచ్ఎంసీ ఆఫీసర్లు చెక్ చేసి ఆమోదించిన తర్వాతే పనులు షురూ చేయాలి.

**పీఎంసీ ఏర్పాటు**

టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించిన నాటి నుంచి పూర్తి చేసే వరకు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ(పీఎంసీ)ని స్వతంత్ర ఇంజినీరింగ్ కంపెనీతో ఏర్పాటు చేస్తారు. ప్రాజెక్టు చేపట్టనున్న కాంట్రాక్టర్, జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగాలను సమన్వయం చేయడానికి కన్సల్టెన్సీ చర్యలు తీసుకోనుంది.

## బుల్డోజర్ల చర్యను తప్పుపట్టిన సుప్రీంకోర్టు

**మొదటి పేజీ తరువాయి**

అనుమతించదు. ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కోర్టు అస్సలు సహించదని పేర్కొంది.

**నష్టపరిహారం కచ్చితంగా ఇవ్వొచ్చు**

చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న ప్రజాప్రతినిధులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించాలని కోర్టు పేర్కొంది. కాబట్టి ఇది చట్టవిరుద్ధం. అటువంటి సందర్భాలలో రాష్ట్ర అధికారులు అనుసరించాల్సిన బైండింగ్ మార్గదర్శకాలను నిర్దేశించింది కోర్టు. నిందితులకు కూడా కొన్ని హక్కులు, రక్షణలు ఉన్నాయని ఒక అధికారి ఏకపక్ష చర్య తీసుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు, న్యాయపరమైన ప్రక్రియను అనుసరించకుండా నిందితులపై లేదా నేరస్థులపై రాష్ట్రం, అధికారులు ఏకపక్ష చర్య తీసుకోలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. జవాబుదారీగా ఉంటే, దానిని ఎదుర్కోవడానికి ఒక సంస్థాగత యంత్రాంగం ఉండాలి. పరిహారం కచ్చితంగా ఇవ్వవచ్చు. అలాంటి అధికారి అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా తప్పించుకోలేరని కోర్టు అభిప్రాయపడింది.

## హైదారాబాద్లో పర్యటించనున్న భారత రాష్ట్రపతి

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆమె పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ముర్ము బస చేయనుండగా ఆ రూట్లలో ట్రాఫిక్ నిబంధనలు, కంట్రోల్, పోలీస్ బందోబస్తుపై డీజీపీతో పాటు పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండ్రోజుల పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని అందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసి చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. కాగా, ఈ నెల 21వ తేదీ గురువారం సాయంత్రం రాష్ట్రపతి హకీంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచీ నేరుగా ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే కోటి దీపోత్సవానికి హాజరవుతారు. 22వ తేదీ శుక్రవారం హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో జరిగే లోక్ మంతన్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లలో జన్ ఔషధి కేంద్రాల ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కేంద్రాలను శ్రీ మోదీ ప్రారంభించారు. ఈ కేంద్రాలు ప్రయాణికులకు రైల్వే స్టేషన్లలో తక్కువ ధరకే మందులు అందుబాటులో ఉండేలా చూస్తాయి. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, దేశంలో సంపూర్ణ ఆరోగ్య సేవలపై తమ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. దర్భంగాలోని శోభన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, వ్యాధుల నివారణ, జబ్బుల సరసమైన స్క్రీనింగ్, చికిత్సలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మరియు సామాన్య ప్రజల శ్రేయస్సు కోసం ఉత్తమమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం వంటి ఐదు ఫోకస్ పాయింట్‌లు ఉన్నాయని మోదీ అన్నారు. వచ్చే ఐదేళ్లలో కొత్తగా 75 వేల మెడికల్ సీట్లను పెంచుతామని ప్రధాని చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం దేశంలో లక్షా 50 వేలకు పైగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ప్రారంభించామని మోదీ చెప్పారు. మెరుగైన జీవన శైలిని ప్రోత్సహించడంతోపాటు ప్రధాన ఆరోగ్య సేవలకు యోగా, ఆయుష్ మరియు పోషకాహారాన్ని సమీకృతం చేశామని ప్రధాన మంత్రి అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం మనస్తత్వాన్ని మార్చడం ద్వారా ఆరోగ్య సంరక్షణ దృష్టాంతాన్ని మార్చిందని, ప్రజలకు సరసమైన ఆరోగ్య సేవలు మరియు వైద్యాన్ని అందించిందని మోదీ అన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం జన్ ఔషధి పథకాలు గతంలోని సనాతన విధానాన్ని పూర్తిగా మార్చాయని ఆయన అన్నారు. వ్యాధుల నివారణపై తమకు నమ్మకం ఉందని, అందుకే ఫిట్ ఇండియా, స్వచ్ఛ భారత్ ప్రచారాలను ప్రారంభించామని ప్రధాని మోదీ అన్నారు. ప్రతిష్టాత్మకమైన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా నాలుగు కోట్ల మంది పేదలు లబ్ది పొందారని, ఇది చాలా మంది ప్రజల ప్రాణాలను కాపాడిందని మరియు పేద కుటుంబాలకు దాదాపు 1.25 లక్షల కోట్ల రూపాయల డబ్బును ఆదా చేసిందని ప్రధాని అన్నారు. 11,000 కోట్ల రూపాయల ద్రవ్య కేటాయింపుతో కోసి మరియు మిథిలా ప్రాంతంలో వరదల నివారణకు కేంద్రం తీసుకున్న చొరవను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు.

## ఇకపై ఎస్ఎస్సీ పరీక్షల ఫీజు "స్వయంగా" చెల్లింపులు ఆన్‌లైన్‌లోనే

తెలంగాణ బ్యూరో, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఫీజు చెల్లింపులు ప్రక్రియ ప్రారంభమైన సంగతి తెలిసిందే. గతంలో ఫీజు చెల్లించాలంటే విద్యార్థులు చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫీజు రుసుము చెల్లిస్తే ప్రధానోపాధ్యాయుడు లేదా పాఠశాలల సిబ్బంది బ్యాంకుకు వెళ్లి చలానా తీసేవారు. అయితే ఇకపై ఇలా చేయాల్సిన అవసరం లేదని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఇక నుంచి పదో తరగతి పరీక్షల ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించవచ్చని తెలిపింది. ఆ మేరకు చలానా విధానాన్ని రద్దు చేసినట్లు ప్రకటన జారీ చేసింది. ఇక నుంచి పరీక్షల ఫీజులను ఆన్‌లైన్‌లోనే చెల్లించేలా మార్పు చేసినట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు ఎ.కృష్ణారావు తెలిపారు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు వచ్చే మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యేందుకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు షెడ్యూల్ ఇటీవల విడుదలైంది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 18వ తేదీలోగా పరీక్షల ఫీజు చెల్లించాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం పరీక్షల ఫీజుకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేసింది. రూ.50 నుంచి రూ.500 ఆలస్య రుసుంతో డిసెంబరు 21వ తేదీ వరకు ఫీజు చెల్లించడానికి గడువు ఇచ్చింది. పరీక్షల ఫీజును రూ.125గా నిర్ణయించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.20 వేలలోపు ఉన్నట్లయితే వారంతా ఆదాయ ధ్రువపత్రం సమర్పించాలని, ఇటువంటి వారందరికీ పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5.25 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నారు.

## పట్టాలెక్కనున్న హైడ్రోజన్ "శక్తితో" నడిచే రైలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): దేశంలో మొట్టమొదటి హైడ్రోజన్-శక్తితో నడిచే రైలు అతి త్వరలోనే పట్టాలెక్కనుంది. వచ్చే డిసెంబర్ నెలలోనే దీన్ని ఆవిష్కరించేందుకు ఇండియన్ రైల్వేస్ సిద్ధమైంది. డీజిల్ లేదా విద్యుత్‌తో పని లేకుండా నడిచే ఈ హైడ్రోజన్-ఆధారిత అద్భుతం 2030 నాటికి "నికర శూన్య కార్బన్ ఉద్గారిణి"గా మారాలన్న లక్ష్యంతో ఉన్న భారతీయ రైల్వేలకు ఒక ప్రధాన మైలురాయి కానుంది. హైడ్రోజన్‌తో నడిచే ఈ రైలు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి నీటిని తన ప్రాథమిక వనరుగా ఉపయోగించుకుంటుంది. ఈ రైలులో హైడ్రోజన్ ఇంధన కణాలు ఆక్సిజన్‌తో రసాయన చర్య ద్వారా హైడ్రోజన్ వాయువును విద్యుత్తుగా మారుస్తాయి. ఈ విద్యుత్తుతో రైలు నడుస్తుంది. ఇందులో ఉప ఉత్పత్తులుగా వెలువడేవి నీరు, ఆవిరి మాత్రమే. అవసరమైన రసాయన ప్రక్రియల కోసం రైలుకు గంటకు సుమారు 40,000 లీటర్ల నీరు అవసరమవుతుంది. సాంప్రదాయ డీజిల్ లేదా ఎలక్ట్రిక్ ఇంజిన్‌ల మాదిరిగా కాకుండా ఈ వినూత్న రైలు కదలడానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్ ఇంధన కణాలను ఉపయోగించి ఉత్పత్తి చేసుకుంటుంది. హైడ్రోజన్ ఇంధన ఘటాలు, ఆక్సిజన్‌తో కలిసి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ ప్రక్రియలో నీటి ఆవిరి, నీరు మాత్రమే వెలువడుతాయి. అంటే పర్యావరణానికి హానికరమైన ఎటువంటి ఉద్గారాలు ఉండవు. ఈ క్లీన్ ఎనర్జీ విధానం దేశంలో భవిష్యత్ రైళ్లకు ప్రమాణాన్ని ఏర్పరుస్తుందని భావిస్తున్నారు.

**ట్రయల్ రన్**

హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ హర్యానాలోని జింద్-సోనిపట్ మార్గంలో 90 కిలోమీటర్ల దూరం ఉంటుంది. పురాతన పర్వత ప్రాంతాల రైల్వేలైన డార్జిలింగ్ హిమాలయన్ రైల్వే , నీలగిరి మౌంటైన్ రైల్వే, కల్కా-సిమ్లా రైల్వేతో పాటు దేశంలోని సుందరమైన, మారుమూల ప్రాంతాల వంటి అదనపు మార్గాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఈ రైలు గరిష్టంగా గంటకు 140 కిలో మీటర్ల వేగాన్ని అందుకోగలదని, ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుందని భావిస్తున్నారు. రైలులోని హైడ్రోజన్ ఇంధన ట్యాంక్ ఒకసారి ఇంధనం నింపుకొంటే 1,000 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. దీంతో భవిష్యత్తులో సుదీర్ఘ మార్గాలకు కూడా ఈ రైళ్లు అనుకూలంగా ఉంటాయని భావిస్తున్నారు. ఒక్కో హైడ్రోజన్ రైలు అభివృద్ధికి రూ.80 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. 2025 నాటికి 35 హైడ్రోజన్ రైళ్లు వివిధ మార్గాల్లో నడపాలని భావిస్తున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వలసల విధానంపై పిడుగేనా

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఇంకా గద్దెనెక్కక ముందే.. శ్వేతసౌధంలోకి అడుగు పెట్టకముందే.. వలస విధానంలో సంచలనం చోటు చేసుకుంది. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఈ ఏడాది జూన్‌లో 'కుటుంబాలను కలిపి ఉంచడం'(కీపింగ్ ఫ్యామిలీస్ టుగెదర్) అనే నూతన వలస విధానాన్ని తీసుకువచ్చారు. దీని ద్వారా అమెరికాలో నివసిస్తున్న విదేశీ పౌరులు తమ కుటుంబ సభ్యులకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోయినా.. చట్టబద్ధత పొందే వీలు కల్పించారు. అయితే.. ఈ విధానాన్ని తాజాగా గతంలో డొనాల్డ్ ట్రంప్ నామినేటెడ్ చేసిన టెక్సా?సలోని జిల్లా జడ్జి జస్టిస్ జె. కాంప్‌బెల్ బార్కర్ నిలుపుదల చేశారు."ఈ విధానాన్ని అమలు చేసేందుకు ఫెడరల్ ఏజెన్సీలకు చట్టబద్ధత లేదు" అని తీర్పు వెలువరించారు. దీంతో నూతన విధానానికి అర్హులైన సుమారు 5లక్షల మంది పౌరులపై పిడుగు పడినట్టయింది. ట్రంప్ అప్రతిహత విజయం దక్కించుకున్న కొన్ని గంటల్లోనే ఆయన నామినేట్ చేసిన జడ్జి తీర్పు వెలువరించడం చర్చకు దారితీసింది. అక్రమ వలస దారులను దేశం నుంచి పంపేస్తానని ఎన్నికల సమయంలో ట్రంప్ పదే పదే చెప్పిన విషయం తెలిసిందే. టెక్సాస్ కోర్టు తాజా తీర్పుపై 'అమెరికన్ ఫ్యామిలీస్ యునైటెడ్' సంఘం అధ్యక్షుడు ఆష్లే డీ అజెవెడో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తీర్పు లక్షల మంది ఆశలను ఛిద్రం చేసిందన్నారు.మైగ్రేషన్ అండ్ డెవలప్‌మెంట్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ (తిరువనంతపురం) సర్వే ప్రకారం 2023లో కేరళ నుంచి విదేశాలకు ఉన్నత చదువులకోసం 2.5 లక్షల మంది విద్యార్థులు వలస వెళ్లారు. దేశం మొత్తం మీద విదేశాలకు వెళ్లిన మొత్తం విద్యార్థుల సంఖ్యలో కేరళ విద్యార్థుల సంఖ్యే 20% వరకు ఉంటోందని తేలింది. కేరళ నుంచి ఇంత భారీ ఎత్తున విద్యార్థులు వలస వెళ్లడానికి దారి తీసే పరిస్థితులు ఏమిటి? ఈ విధమైన పరిస్థితి కేరళ రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక అంశాలపై విపరీత ప్రభావం చూపిస్తుంది. ఏ దేశంలో ఉపాధికి, ఉద్యోగాలకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయో, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎక్కడ ప్రోత్సాహకర వాతావరణం ఉంటుందో అక్కడకు ప్రజలు వలస వెళ్లడం సహజం. అలాగే విద్యార్థుల ఉన్నత చదువులకు, ఉద్యోగాలకు భారీ ఎత్తున అవకాశాలు ఉంటున్నందున విద్యార్థుల వలస విశేష సంఖ్యలో కొనసాగుతోంది.కేరళలో విద్యావంతులు ఎక్కువే. నిరుద్యోగమూ ఎక్కువే. ఉద్యోగాలను ఆశిస్తూ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల్లో 2023లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి సంఖ్య 29 లక్షలు దాటింది. వీరిలో ఎస్ఎస్ఎల్‌సి లేదా అంతకన్నా ఎక్కువ చదువుకున్న వారి సంఖ్య 23 లక్షల వరకు ఉంది. సాంకేతికంగా అర్హత కలిగిన వారు 3.5 లక్షలకు పైబడి ఉన్నారు. దీనికి తోడు యూనివర్శిటీల చదువులు పూర్తి చేసుకుని ఏటా లేబర్ మార్కెట్‌లోకి చేరుతున్న వారి సంఖ్య మరో లక్ష వరకు ఉంటోంది. మరోవైపు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న వారి సంఖ్య 20 లక్షలు దాటింది. అలాంటి గెస్ట్ వర్కర్లు ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉంటారు. కానీ నిరుద్యోగులైన విద్యావంతులు మాత్రం ఏపని అయినా చేయడానికి సిద్ధంగా ఉండరు. వీరు తమ సామాజిక హోదాకు తగ్గట్టు ఎక్కువ వేతనం అందించే సుస్థిరమైన ఉద్యోగాలను ఆకాంక్షిస్తుంటారు. అయితే అలాంటి ఉద్యోగాలు చాలా తక్కువగా ఉండటంతో నిరుద్యోగులు అలాగే ఉండిపోతున్నారు. మొత్తం మీద వలస విద్యార్థులు ముఖ్యంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఇతర అభివృద్ధి చెందిన దేశాలకు వెళ్లడానికి ముందు వరుసలో ఉండడం పరిపాటి. ఈ దేశాల్లో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీగా లభించే అవకాశాలు పుష్కలంగా ఉండడమే ఈ ఆకర్షణకు కారణం.కేరళలో ఇచ్చే వేతనం కన్నా అనేక రెట్లు వేతనం విదేశాల్లో ఇస్తున్నారు. ఉదాహరణకు అమెరికాలో పనిచేసే ఒక నర్సు నెలకు రూ. 4,00,000 వరకు సంపాదిస్తోంది. దీనికి తోడు విలాసవంతమైన నివాసం, కార్లు, అత్యంత ఆధునికమైన పరికరాల వినియోగం కేరళలో ఉండే తమ తల్లిదండ్రులకు అందేలా చేస్తోంది. విదేశాల్లో ఈ విధంగా సంపాదించే వేతనాల్లో కనీసం పదోవంతైనా కేరళలోని నర్సుకు దక్కడం లేదు. కలలోనైనా అలాంటి విలాస జీవనం ఊహించే అవకాశం కలగదు. నర్సులే కాదు, దాదాపు అన్ని కేటగిరీలకు చెందిన వర్కర్లు కేరళలో తమ వేతనాలతో అలాంటి విలాసవంత జీవితాన్ని కలగనడానికైనా అవకాశమే ఉండదు. వలస వెళ్లిన వారి కుటుంబాలు కేరళలో అత్యంత విలాసవంతమైన జీవితాలను గడుపుతున్నారు. ఈ కుటుంబాల యువకులు, కుర్రాళ్లు సాధారణంగా తమకు తాము విలాసవంతమైన జీవితాన్నే కోరుకుంటారు. అలాంటి బంగారు స్వప్నాలు వారిని విదేశాలకు వెళ్లి చదువుకోడానికి, అక్కడే ఉద్యోగాలు చేయడానికి దోహదం చేస్తున్నాయి. అయితే చాలా మందికి విదేశాలకు వలస వెళ్లడం పూలబాట కాకపోవచ్చు. అమెరికా ఇటీవల తీసుకున్న నిర్ణయం భారతీయ కుటుంబాలకు చెందిన వేలాదిమంది పిల్లల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంగా ఉంటోంది. చిన్నవయసులో తల్లిదండ్రులతో కలిసి అమెరికాకు వచ్చినవారు అక్కడే పెరిగి, చదువులు పూర్తి చేసుకుని తమకు 21 ఏళ్లు రాగానే అమెరికా ప్రభుత్వం వారిని స్వదేశానికి దయచేయండి అని చెప్పడం వివాదాస్పదంగా తయారైంది. ఇక తెలుగు రాష్ట్రాల విద్యార్థుల పరిస్థితిని పరిశీలిస్తే అమెరికాలో భారతీయ విద్యార్థుల్లో 12.5 శాతం మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన తెలుగువారే ఉన్నారు. అందువల్ల ఎవరైనా తెలుగు రాష్ట్రాల నుంచి కొత్తగా అమెరికాకు వస్తే తమ చుట్టూ తెలుగువారే ఎక్కువగా కనిపిస్తుండటంతో వారు విదేశాల్లో ఉన్నామన్న భావన కన్నా స్వంత రాష్ట్రాల్లోనే ఉన్నామన్న అనుభూతి కలుగుతోంది. అమెరికాలో తెలుగు మాట్లాడే జనాభా 2016లో 3,20,000 నుండి 2024 నాటికి 1.23 మిలియన్‌కు పెరిగింది. అమెరికా సెన్సస్ బ్యూరో డేటా ఆధారంగా కాలిఫోర్నియాలో అత్యధికంగా తెలుగు మాట్లాడే జనాభా దాదాపు 2,00,000 వరకు ఉంది. ఇప్పుడు అమెరికాలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో 11 వ స్థానంలో తెలుగు ఉంది.

# ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

**- ఆర్ ఓ ఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి**

**- అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు**

**- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి**

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**





మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యలి మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి గారు 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,లి తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డీఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వరకు పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పౌర సరఫరాలు, సంస్థ, మార్కెటింగ్, సహకార శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశలో ఏర్పాటు చేయనున్న 169 కొనుగోలు కేంద్రాలను గురువారం వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీజన్ ప్రారంభమైందని అన్ని ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లుతో పాటు మాయిచ్చర్స్, తార్పాలిన్లు, తూకపు యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మల్హర్ మండల పర్యటనలో టార్పాలిన్లు కనిపించలేదని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కేంద్రాలు రైతులు గుర్తించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు వేరువేరుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని, ఏదేని ఇబ్బంది వస్తే కొనుగోలు కేంద్రాల ఇంచార్జి ని భాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రవాణా చేసేందుకు వాహనాలు ఏర్పాటుతో పాటు హమాలీలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేయాల్సి ఉన్నందున ఎప్పటికప్పుడు ఓపిఎమ్మెస్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 7 రకాల రిజిస్టర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు అప్రమత్తంగా వుంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మిల్లర్ల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని శాతం వచ్చిన తరువాత నేరుగా కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చే విధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. 17 శాతం తేమ ఉండాలని, పరిమితికి మించి ఉండకుండా అలాగే మట్టి, తాలు లేకుండా చూడాలని అన్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, ట్యాబ్ ఎంట్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ప్రగతికి బాటలు" బాలల దినోత్సవం

**ఉదయించే కిరణాలు బాలలు**
**బడికి వెలుగులు బాలలు**
**చదువుల తల్లి బిడ్డలు**
**చిరునవ్వుతో చిందులేస్తుండే బాలలు**
**సంతోషానికి మారుపేరు బాలలు!!**
**ప్రగతికి బాటలు బాలలు**
**భరతమాత ముద్దుబిడ్డలు**
**ఎదుగుతున్న పిల్లలు**
**భావితరానికి వెలుగు దివ్వెలు!!**
**బాలలు బంగారు కిరణాలు**
**అవనిలో వెలిసిన చిరు మొగ్గలు**
**స్వచ్ఛమైన మనసుకు చిరునామా**
**బంగారు భవితకు పునాదులు**
**చిరునవ్వుకు చిరునామా బాలలు!!**



**రచన:-**
**దేవులపల్లి సారిక రమేశ్**
**సిద్దిపేట,నంగునూర్**
**చరవాణి :-9963701294**

# జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్**



మహబూబాబాద్, నవంబర్ 13(తీన్మార్ న్యూస్): కందికొండ జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూడాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజు జరగబోయే కందికొండ జాతరకు ముందస్తు ఏర్పాట్లపై బుధవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అనగా జాతర ముగిసే వరకు వైద్యపరమైన సేవలు అందించాలని, అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, అందులో వైద్యాధికారులను మరియు పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయుటలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అంతకుముందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి కందికొండ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇట్టి సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, పల్లె దవాఖాన వైద్యాధికారులు, కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో స్థాయి రోడ్డు భద్రత సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం జరిగిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. దీనిలో ముఖ్యంగా పోలీసు డిపార్ట్మెంట్ వారు జాయింట్ ఇన్స్పెక్షన్ ద్వారా సూచించిన వాహన ప్రమాద స్థలాలకు వెంటనే తగిన ఎస్టిమేట్స్ తయారు చేసి పంపవలసిందిగా ఆదేశించడం అయినది. మరియు జిల్లాలో అన్ని రహదారులపై ఉన్న గుంతలను ఈ నెల ఆఖరి లోగా పూర్తి చేయమని అన్ని ఇంజనీరింగ్ శాఖలను ఆదేశించడం అయినది. పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతను గురించి అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని డిఈఓకి సుశించడం జరిగింది. సింగరేణి ఏరియాలో వాయు కాలుష్యం మరియు దుమ్ము వలన పడుతున్న ఇబ్బందిని తొలిగించాల్ని ఎస్సీసీల్ , ఐటీసీ, ఏడి మైన్స్ వారిని ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ, ఆర్టిఓ సదానందం, ఈఈ లు వేంకటేశ్వరావు, లాల్ సింగ్, శ్రీనివాస రావు, తానజీ, ఎన్హెచ్ నుంచి శైలజ, ఎన్హెచ్ఏఐ మేనేజర్ ఖమ్మం, అన్ని మున్సిపల్ కమిషనర్లు, డిఎం అండ్ హెచ్ఓ భాస్కర్ నాయక్, డిఈఓ వెంకట చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**-తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**-పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**




ములుగు జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, చిన్న అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 2173 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ పి.సంపత్ రావు, ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రహదారి ప్రమాదాలు నివారణ చర్యలపై పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారులు, పీఆర్, రవాణా, వైద్య, మున్సిపల్, ఆర్టీసీ, సింగరేణి తదితర అధికారులతో జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2022 నుండి 2024 వరకు జరిగిన రహదారి ప్రమాదాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరుగుతున్న 14 ప్రమాదకరమైన బ్లాక్ స్పాట్స్ గుర్తించామని అన్నారు. గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు నివారణకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించి తగురక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రమాదాలకు గురయ్యే ప్రధాన ప్రాంతాలైన స్కూల్ జోన్లు, రహదారి మలుపులు, జనసంచార రద్దీ ప్రాంతాల్లో రహదారి భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. వాహనాలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నిరంతరం తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. సింగరేణి, కెటిపిపి మరియు ఇసుక రవాణా చేయు వాహనాలు అధికతోడు, వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలను కాపాడటం మన భాద్యతని, రోడ్డు భద్రత, నిబంధనలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించొచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి రహదారి భద్రతా చర్యలకు సహకరించడంతో వేగ నియంత్రణ చర్యలు పాటించాలని ఆయన సూచించారు. రహదారుల ప్రక్కన పెరిగిన చెట్లు కొమ్మలు వల్ల రహదారి కనిపించక ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని చెట్లు కొమ్ములు తొలగించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అత్యవసర సేవల ఫోన్ నంబర్లు కు కాల్ చేసే విధంగా 108, 100 నంబర్లు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు నియంత్రణ చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. వాహనాలు రహదారుల వెంబడి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోవర్ లోడ్ వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలు జరుగుతున్నాయని అలాంటి వారికి జరిమానా విధించాలని సూచించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో కాటారం భూపాలపల్లి డివిజన్లలో ఇప్పటి వరకు 17 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో శిక్షలు. పడినట్లు తెలిపారు. వాహనాలు వేగ నియంత్రణకు జిల్లా సరిహద్దుల్లో స్పీడ్ గన్స్ ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 2022 నుండి 2024 వరకు 723 రహదారి ప్రమాదాలు జరిగాయని వాటిలో 234 మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమందికి గాయాలైనట్లు తెలిపారు. తప్పుడు నంబర్లు వినియోగించే వాహనాలను, నంబర్లు లేని వాహనాలను సీజ్ చేసి పోలీస్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టిజి ఎండిసి అధికారులు పరిమితికి మించి ఇసుక లోడ్ చేయకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, పోలీస్, రవాణా అధికారులు బ్లాక్ స్పాట్స్ తనిఖీ చేసి రక్షణ చర్యలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుంతలు గుర్తించి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రహదారుల. మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్టిఓ సంధాని, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్- 3 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**– తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**



హనుమకొండ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 3 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షా ఏర్పాట్లు, సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు చైర్మన్ సూచించారు. గ్రూప్ 3 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల వివరాలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి స్ట్రాంగ్ రూమ్ లో స్టోర్ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని చైర్మన్ సూచించారు. పోలీసు బందోబస్తు మధ్య ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని చైర్మన్ సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎక్కడ ఎటువంటి పొరపాటు రాకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి 3 నుంచి 4 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని, పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని చైర్మన్ సూచించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు వీలుగా జాయింట్ రూట్ అధికారులను నియమిం చాలని, ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారులు గానీ నియమించాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి, సంబంధించిన జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వేగం పెంచాలి

**– పత్తి కొనుగోలు వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలి**

**– ధాన్యం కేంద్రం, కుటుంబ సర్వే, పత్తి పరిశ్రమ ఆకస్మిక తనిఖీ**

**– జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**





జనగామ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్ లు సర్వే చేసే విధానం, ఫార్మ్ లలో నమోదు చేసే ప్రక్రియను పరిశీలించి, గ్రామ పరిధిలో (280) గృహాలున్నాయని, వీటిని రెండు ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వే చేసేందుకు ఇద్దరు ఎన్యూమరేటర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు (108) కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించామని, సర్వే ప్రక్రియలో మరింత వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే అదే మండలంలోని తమ్మడపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సన్న, దొడ్డు రకం ధాన్యం ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారు? ఇంకా ఎంత ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని? కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులు ఎక్కువ రోజుల వరకు వేచి చూడకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, మిల్లుకు వెంటనే తరలించాలని సిబ్బందికి సూచించారు. తేమ శాతానికి అనుగుణంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా విస్తృతస్థాయిలో వారికి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లాలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామ పరిధిలో గల శ్రీ వేంకటేశ్వర కాటన్ ఇండస్ట్రీస్ ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతం, నాణ్యతను పాటించాలని, రైతులు, పత్తి కొనుగోళ్ళ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఏఓ రామారావు నాయక్, డీఎంఓ నరేందర్, తహసిల్దార్ ప్రకాష్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -3 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**టిజిపిఎస్సి చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి**




జనగామ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం, హైదరాబాదు కార్యాలయం నుంచి టిజిపిఎస్సి చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి నవంబర్ 17, 18వ తేదీల్లో జరగనున్న గ్రూప్-3 పరీక్ష ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిపిఎస్సి చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ అటెండెన్స్, పోలీస్ బందోబస్తు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్ష కేంద్రానికి 3 కి.మీ పరిధిలోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలన్నారు. కుర్చీలు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటివి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపిరామ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్షకు ఏర్పాట్లు చేయాలి

**– తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**– వివిధ స్థాయిల అధికారులకు పరీక్షల నిర్వహణ పై శిక్షణ**



వరంగల్ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 17, 18 తేదీల్లో చేపట్టే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, అన్ని దశల్లో ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పటిష్టంగా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను శాఖాధికారి, సంబంధిత పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ తో సమన్వయం చేసుకొని, ఒక రోజు ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. త్రాగునీటి వసతి, కేంద్రం శానిటేషన్ చేయాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప మరెవ్వరికి పరీక్షా కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్ అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం లోకి మొబైల్ ఫోన్, పుస్తకాలు, అనుమతి లేని సామాగ్రిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి, కేంద్రంలోకి రాకుండా చూడాలన్నారు. స్క్రైబ్ ల జాబితా పంపించినట్లు, వారికి సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా విధుల సిబ్బంది, అధికారులు కేంద్రానికి ముందస్తుగా చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షల నోటిఫికేషన్ 2022 లో వచ్చినట్లు, పరీక్షల నిర్వహణలో ఎక్కడ సమస్యలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్జర్వర్, రూట్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్, శాఖాధికారి, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు అన్ని స్థాయిల వారికి పరీక్ష నిర్వహణ విషయమై తగు శిక్షణ ఇచ్చి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా పూర్తి చేయాలని చైర్మన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని జిల్లా నుండి 11232 మంది గ్రూప్-3 పరీక్షలు వ్రాయనున్నారని, అందుకు గాను జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాల్లో నిబంధనల మేరకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షల విజయవంతానికి కమీషన్ ఆదేశాలు, సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపట్టనునట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ స ఇంచార్జీ విజయలక్ష్మి రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



జనగామ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, జనగామలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తెలిపారు. 14వ తేదీన ఉదయం 10:30 గంటలకు జాతీయ పతాకావిష్కరణతో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన సభ్యత నమోదు 16వ తేదీన ఇంటర్నెట్ బుక్స్ పై వ్యాసరచన పోటీలు 17వ తేదీ ఆదివారం జనగామ రచయితల సంఘం చే కవి సమ్మేళన కార్యక్రమం 18వ తేదీన పర్యావరణం పచ్చదనం పై చిత్రలేఖనం 19వ తేదీన మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలు బాలికలకు రంగోలి పోటీలు 20వ తేదీ ముగింపు సమావేశం లో బహుమతుల ప్రధాన ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. వ్యాసరచన చిత్రలేఖనం పోటీలకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందని రంగోలి పోటీలకు పది మందికి మించకుండా ప్రతి పాఠశాల నుండి ఒక గ్రూపు మాత్రమే పాల్గొనాలని అన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల పేర్లను ఈనెల 14వ తేదీలోగా ఎం సుధీర్ కార్యదర్శి, గ్రంథాలయ అధికారికి పంపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ గ్రంథాలయ చైర్మన్



గోవిందరావుపేట, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పరిధిలోని రామ్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాయనమ్మ కొంపెల్లి సమ్మక్క చనిపోవడం జరిగినది ఇట్టి కుటుంబానికి మాజీ ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పరామర్శించడం జరిగినది. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి స్థానిక మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ మరియు మండల బి యూత్ అధ్యక్షుడు జన్ను రాంబాబు హాజరు కావడం జరిగింది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా నాయకులు కృష్ణయ్య



మంగపేట, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మోడెం అశోక్ గత వారం రోజుల క్రితం మరణించగావారి జిల్లా నాయకులు తాటి కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోవారి వెంట తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ దంతనపల్లి నరేందర్ గాదె శ్రీనివాస చారి చిన్నపెల్లి వెంకన్న భూక్య రథన్ సింగ్ జాడి రాంబాబు చిన్నపెల్లి సమ్మయ్య జిమిడ నాగేష్ గొగ్గలి జిత్తు లొట్టి వెంకటనారాయణ భూక్య సంపత్ కోరేం నారాయణ అమిలి చంద్రం యూత్ నాయకులు తాటి సునీల్ చాద హరిబాబు ఇక సురేష్ తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేది వరకు నిర్వహించనున్న 71వ అఖిల భారత సహకార వారోత్సవాలపై బుధవారం ఐడిఓసి కార్యాలయంలో సహకార శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం గా నిర్వహించాలని క్లస్టర్, మానిటరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంస్థల పాత్ర అనే అంశంపై వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారులు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు జరుగనున్న కార్యక్రమాల షెడ్యూల్ కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఇంటర్న్ షిప్ కై దరఖాస్తులు

### – నోడల్ అధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇంటర్న్ షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నోడల్ అధికారి మరియు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దార్థ తెలిపారు. చివరి తేది ఈ నెల 15వ తేది వరకు మాత్రమే ఉన్నదని తెలిపారు. దేశ వ్యాప్తంగా 745 జిల్లాలు మరియు 25 సెక్టార్లలో 1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటర్న్ షిప్ కు అవకాశం కల్పించబడుతుందని ఆయన తెలిపారు. యువత తమ సొంత రాష్ట్రంలో కానీ లేదా ఏ ఇతర రాష్ట్రంలోనైనా 5 ఇంటర్న్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు 1800 116 090 టోల్ ఫ్రీ నంబర్ pminternship.mca.gov.in ఆన్లైన్ లో దరఖాస్తులు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. మన జిల్లాకు 23 ఇంటర్న్ షిప్ కేటాయించారని తెలిపారు. వయస్సు 21-24 మధ్య వయసు కలిగి ఉండాలని, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి 13, డిప్లొమో చేసిన వారికి 2, ఐటీఐ చేసిన 8 మందికి అవకాశం ఉందని తెలిపారు.



ఎంపికైన అభ్యర్థులకు నెలకు 5 వేల రూపాయలు ఉపకార వేతనం అందచేయనున్నట్లు ఆయన పేర్కొ న్నారు.

## ధాన్యం తూకంలో తేడాలు రావొద్దు





### – సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

### –జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

జనగామ జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం, జిల్లాలోని కొడకండ్ల మండలంలోని కొడకండ్ల, ఎద్దునూతుల, నర్సింగాపురం, కడగుట్ట తండా, పోలకొండ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ళ రిజిస్టర్ లను పరిశీలించి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్ లు, టార్పాలిన్ లు, సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం తూకంలో తేడాలు లేకుండా కొనుగోలు చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. అనంతరం అదే మండలంలోని నర్సింగా పురం గ్రామ పరిధిలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి, జాగ్రత్తగా నమోదు చేయాలని ఎన్యూమరేటర్ లకు సూచించారు. జిల్లా ప్రజలం దరూ ఎటువంటి భయాలు పెట్టుకోకుండా ఈ సర్వేలో పూర్తి సమాచా రంతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయండి

### – ఎస్పీకి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం

ములుగు, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ని ములుగు జిల్లా టిఆర్ఎస్ నాయకులు కోగిల మహేష్ మరియు మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య యాదవ్ ఆరెందుల కుమారస్వామి వారి క్యాంపు కార్యాలయంలో కలిసి ములుగు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించే విధంగా చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మితిమీరిన వేగంతో ఇసుక లారీలు మరియు ఇతర వాహనాలు రావడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తరచు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే వాటిని నివారించే విధంగా ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు బస్టాండ్ దగ్గర మరియు గవర్నమెంట్ హాస్పిటల్



దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని,అలాగే ఇసుక లారీలను నియంత్రించే విధంగా సమయపాలనను పాటించే విధంగా చొరవ చూపాలని ఎస్పీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ కచ్చితంగా అధికారులతో చర్చించి త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## నేడు దిశ కమిటీ సమావేశం




హనుమకొండ, జిల్లా, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జరగనుంది. పార్లమెంట్ సభ్యులు, వరంగల్ భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ మార్గదర్శకాల ప్రకారం "జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ " దిశ" సమావేశం తేది: 13.11.2024, బుధవారం రోజున ఉదయం 11.30 నిం!! లకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం హనుమకొండ యందు నిర్వహించబడుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలను ఈ సమావేశంలో సమీక్షించనున్నారు.

## బంధన్ హాస్పిటల్ పై ఐఎంఏకు ఫిర్యాదు



### ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు

హనుమకొండ, నవంబర్ 13 (తీన్మార్ న్యూస్): హనుమకొండ బంధన్ హాస్పిటల్ లో తనకు జరిగిన అన్యాయంపై బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాళిప్రసాద్ కు బాధితుడు జర్నలిస్టు కృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతి పత్రంతో జత చేసిన రిపోర్ట్స్ చూసి సానుకూలంగా స్పందించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాళిప్రసాద్ మాట్లాడుతూహాొబాధితుడు ఇచ్చిన బంధన్ హాస్పిటల్ ఫిర్యాదుపై ఐఎంఏ ఈసీలో చర్చించి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ వినతి పత్రం ఇచ్చే సమయంలో వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భారీగా తగ్గిన నాన్ వెజ్

హైదరాబాద్: నాన్ వెజ్ ప్రియులకు సండే మండేతో తేడా లేదు. ఎప్పుడు పెట్టినా నాన్ వెజ్ లాగించేస్తారు. కానీ ధరలు ఎక్కువ ఉంటే మాత్రం కాస్త ఆలోచించక తప్పదు. అలాంటప్పుడు వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే తినగలరు. కానీ ధర తక్కువ ఉంటే వారికి పండగే అని చెప్పాలి. తినాలి అనిపించడమే ఆలస్యం తెచ్చుకుని వండుకోవడమే.అయితే అలాంటి నాన్ వెజ్ ప్రియులకు ఇది గుడ్ న్యూస్ అనే చెప్పాలి. కార్తీకమాసం కావడంతో చాలా మంది నాన్ వెజ్ కు దూరంగా ఉంటారు. ప్రతి ఇంట్లోనూ పూజలు చేస్తుంటారు. దేవుడిని ఆరాధిస్తూ చాలా పవిత్రంగా ఉంటారు. దీంతో చికెన్ ధరలు భారీగా తగ్గబోతున్నట్టు సమాచారం అందుతోంది. రెండు వారాల క్రితం చికెన్ ధరలు భారీగా ఉన్నాయి. స్కిన్ లెస్ చికెన్ కిలో రూ.270 నుండి రూ.300ల మధ్య ఉంది.కాగా ప్రస్తుతం ధరలు చాలా వరకు తగ్గిపోయాయి. చాలా పట్టణాలలో కేజీ చికెన్ రూ.180 నుండి 200 మాత్రమే ఉంది. అంతే వంద నుండి 70 రూపాయాల వరకు తగ్గిపోయింది. అయితే చికెన్ కు డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ధరలు అలాగే కొనసాగుతున్నాయి. ఇక ఈ నెల చికెన్ ధరలు మరింత తగ్గుతాయని మార్కెట్ వర్గాలలో చర్చ జరుగుతోంది. అంతే కాకుండా డిసెంబర్ నెలలో తిరిగి ధరలు పుంజుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## వికారాబాద్ దాడి గురి తప్పిందా..?

హైదరాబాద్: వికారాబాద్ దాడి ఘటన పొలిటికల్ టర్న్ తీసుకుంది. ఈ ఘటన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరిస్తున్నది. మంత్రి శ్రీధర్ బాబు తో వికారాబాద్ జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం భేటీ అయ్యారు. ఐజీ సత్యనారాయణ, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి మంత్రితో సమావేశం అయి నిన్నటి ఘటనను శ్రీధర్ బాబుకు వివరించారు. ప్రజాభిప్రాయానికి వెళ్లిన కలెక్టర్ తో పాటు పలువురు అధికారులపై ప్లాన్ ప్రకారమే దాడి చేశారనే ఆరోపణల నేపథ్యంలో పోలీసులు సైతం ఆ కోణంలో దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.ఈ ఘటనలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నేత సురేష్ పై పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కలెక్టర్ ప్రతీక్ జైన్ గ్రామంలోకి వెళ్లేలా చేసిన సురేశ్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి ముఖ్య అనుచరుడు అని ఈ దాడి ఘటనకు ముందు సురేశ్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్ లో మాట్లాడితే ఆరు సార్లు కేటీఆర్ తో నరేందర్ రెడ్డి మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారం అటు ఇటు తిరిగి ఇప్పుడు బీఆర్ఎస్ కు బూమ్ రాగ్ గా మారబోతున్నదా అనే చర్చ తెరమీదకు వచ్చింది. అధికారులపై ప్రజల తిరుగుబాటును పెద్ద ఎత్తున ప్రచారం చేసేందుకు వ్యూహాత్మకంగా దాడికి ప్రణాళికులు చేశారనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతల కుట్ర కోణం తెలియక ప్రజలతో మాట్లాడేందుకు అమాయకంగా వచ్చిన అధికారులపై దాడికి పాల్పడం, అంతకు ముందు మాజీ ఎమ్మెల్యేతో కేటీఆర్ టచ్ లో ఉన్నారనే ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో సెన్సేషన్ గా మారుతోంది. ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదనే సంకేతాలు వస్తున్న తరుణంలో ఈసారి ఏకంగా కలెక్టర్, అధికారుల దాడి ఘటనలో కేటీఆర్ పాత్ర తేలితే అంతిమంగా అది ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై జరిగిన దాడులను ఉద్యోగ సంఘాల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా అధికారులపై దాడులు చేయడం సరైనది కాదన్నారు. అందుకే తామంతా కలిసి డీజీపీ జితేందర్ను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు. మంగళవారం సచివాలయం దగ్గర మీడియాతో లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. కలెక్టర్ పై జరిగిన దాడి పట్ల సమగ్ర విచారణ జరిపించాలని కోరామన్నారు. తమ అభ్యర్థనను డీజీపీ పరిగణలోకి తీసుకున్నారని చెప్పారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ స్పెషల్ ఆఫీసర్ కే వెంకట్ రెడ్డి, దుద్యాల తహశీల్దార్, రెవెన్యూ ఉద్యోగులంతా భూ సేకరణపై ప్రజాభిప్రాయాన్ని సేకరించేందుకు వెళ్లారన్నారు. ఈ క్రమంలో అక్కడ కొందరు నినాదాలు చేస్తూ కలెక్టర్, అయన బృందాన్ని విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత దాడి చేశారన్నారు. అధికారులపైనే భౌతికంగా దాడులు చేయడం వల్ల ఉద్యోగులంతా మానసికంగా కృంగిపోతారన్నారు. ఇలాంటి పునరావృతం కావద్దని, ఈ ఘటనకు బాధ్యులైన వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డీజీపీకి ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఘటనపై చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ తెలిపినట్లు లచ్చిరెడ్డి ప్రకటించారు.

## పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం

చిన్నకోడూరు: లేని పోని అనుమానాలతో కక్ష్యలు పెంచుకొని దురుసుగా ప్రవర్తిస్తూ, దాడులకు పాల్పడి ప్రాణాల మీదికి తెచ్చుకుని పోలీస్ కేసుల్లో ఇరుక్కుని జీవితాలు నాశనం చేసుకోవద్దని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వాడకంపై పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో నాటకం, పాటలు, ఎల్ఇడి స్క్రీన్ ద్వారా కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ%ొ% లేనిపోని అనుమానాలతో మంత్రాలు తంత్రాలు అంటూ కక్షలు కారుణ్యాలు పెంచుకొని కుటుంబాలను ఆర్థికంగా మానసికంగా కృంగదీసుకోవద్దనీ, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే డాక్టర్లకు చూపించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. ఇంటి పక్క వారిపై, పాలివారిపై, ఇతర కులస్తులు, మతస్తులపై అనుమానంతో పగలు పెంచుకొని ఒకరికొకరు కొట్టుకోవడం, తిట్టుకోవడం ప్రాణాలు మీదికి తెచ్చుకోవడం మీ కుటుంబాలకు మీ గ్రామానికి గ్రామానికి మంచిది కాదని, ఈ నూతన టెక్నాలజీ ప్రపంచంలో కూడా మంత్రాలు తంత్రాలు అంటూ కుటుంబాలను, మనుషులను వేరు చేయడం మంచి పద్ధతి కాదని, ఏవైనా సమస్యలు ఉంటే కుల పెద్దలతో, గ్రామ పెద్దలతో కూర్చొని మాట్లాడుకోవాలని, లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన అందరిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మనల్ని కని పెంచిన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవడం మన బాధ్యతని, తల్లిదండ్రులను మించిన దేవుళ్ళు ఎవరూ లేరన్నారు. స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రులదేననీ తెలిపారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి,



గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలనీ, ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, వెంకటేష్ నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొంటాం.



జయశంకర్ భూపాలపల్లి: రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.
మొగుళ్లపల్లి. మండల పరిధిలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ గోడాన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, గోడాన్‌లో గన్ని సంచులు పరిశీలించారు. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీసీఓ వాలియా నాయక్, తహశీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిలో కుట్రదారుడిగా బోగమోని సురేష్

**గుర్తించిన పోలీసులు వికారాబాద్ ఎడిజి మహేశ్ భగవత్ దర్యాప్తు**



కొడంగల్: కొడంగల్‌లోని లగచర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి చేయడం మీద సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిలో బోగమోని సురేష్ కుట్రదారుడిగా పోలీసులు గుర్తించి నట్టు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు డిజిపి ఆదేశాలతో వికారాబాద్‌కు ఎడిజి మహేశ్ భగవత్ చేరుకున్నారు. ఉద్దేశపూర్వకంగానే కలెక్టర్‌ను గ్రామంలోకి సురేష్ తీసుకెళ్లాడు. సురేష్ చెప్పగానే ప్రజలతో మాట్లాడానికి కలెక్టర్ ఊర్లోకి వెళ్లాడు.గ్రామంలో ప్రజలతో మాట్లాడు తుండగా కలెక్టర్ పై గ్రామస్థులు దాడికి తెగపడ్డారు. దాడికి ముందు పట్నం నరేందర్ రెడ్డితో సురేష్ 42 సార్లు మాట్లాడాడు. సురేష్‌తోనూ మాట్లాడుతూనే నరేందర్ రెడ్డి కెటిఆర్‌తో ఫోన్‌లో ఆరు సార్లు మాట్లాడా రు.బోగమోని సురేష్‌ను బిఆర్‌ఎస్ కార్యకర్తగా పోలీసులు గుర్తించారు. సురేష్‌పై ఇప్పటికే రేప్ కేసులో సహా పలు కేసులు ఉన్నాయి. చెల్లెలు వరుసయ్యే అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడిన కేసు అతడిపై ఉంది. సురేష్ బిఆర్ ఎస్ నేత పట్నం నరేంద్ర రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. సురేష్‌పై కేసులు తొలగించేలా పట్నం నరేంద్ర రెడ్డి సాయం చేశాడు. కలెక్టర్‌పై దాడి తరువాత సురేష్ పరారీలో ఉన్నారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌తో సురేష్ దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. లగచర్ల ఘటనలో ఇప్పటివరకు 52 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నామని ఎస్‌పి నారాయణ రెడ్డి తెలిపారు.

# మామీద అసత్యప్రచారం చేస్తున్నారు...




ఖమ్మం: స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ సాయి గణేష్ నగర్ బాధితులు పోట్ల శ్రీనివాసరావు,భార్య మనీ మాట్లాడుతూ పెంతల మధు రెడ్డి శోభ రాణి కి శ్రీ సాయి గణేష్ నగర్ నెంబర్ 14 లో షాప్ నిమిత్తము రోడ్ సైడ్ కి షట్టర్ కిరాయికి ఇవ్వడం జరిగిందని . దానిలో వారు గత రెండు సంవత్సరాలు నుండి షాప్ నడుపుకుంటున్నారు. 4-07-2024 న పైన కిరాయికి ఉంటున్న రేణుక ఆడుకుంటున్న పిల్లవాణ్ణి పిలిచి కోతులను అదువాయించామని కోరింది . ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురైనాడు . ఆ పిల్లవాడు 5 ఫీట్ల ఐరన్ రాడ్ ను తీసుకువచ్చి కోతులను తరిమే క్రమంలో కరెంటు తీగలకు తగలడంతో ఈ ప్రమాద శాతం జరిగిందని అన్నారు . వాస్తవానికి కరెంటు తీగలు ఇంటికి దూరంగా ఉన్నాయి . పొడవాటి రాడ్డు తో కొట్టడం ద్వారా ఈ విధంగా జరిగిందని తెలియజేశారు . మేము ఆరోజు మహబూబాద్ ఉన్నాము . వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, బాబు నానమ్మ కోరిక మేరకు, మా కాలనీ గ్రూపులో ఒక మెసేజ్ పెట్టి బాబుకు సహాయం అందించవలసిందిగా కోరినాము దానికి స్పందించిన దాతలు వారికి తోచిన విధంగా సహాయం చేశారు, వచ్చిన మొత్తాన్ని బాబు చికిత్స పొందుతున్న హాస్పిటల్ కి వెళ్లి వారికి అందజేయడం జరిగింది, తర్వాత మరల 54000 రూపాయలు కూడా వచ్చాయి, దానికి నేను ఒక 50,000, బాబును పిలిచినందుకు గాను రేణుక ఒక లక్ష రూపాయలు కలిపి ఇద్దామని అనుకున్నాము, మధు రెడ్డి వాళ్లు మాకు ఆ మొత్తం అవసరం లేదు, మేము కేసు పెట్టుకుంటాము అని తెలిపారు ఇప్పుడు ఏమైందో తెలియదు కానీమా మీద అసత్య ప్రచారాలు చేస్తూ,మాకు ఇబ్బంది కలిగించే విధంగా మా దగ్గర డబ్బులు ఉన్నాయి వాటిని ఇవ్వవలసిందిగా ఒక్కోచోట ఒక్కోరకంగా మాట్లాడుతూ వారు కాలనీ గ్రూపులో 1 లక్ష రూపాయలు ఉన్నాయని, ఏసీపి దగ్గర వెళ్లి 2 లక్షలు అని, సిఐ దగ్గరికి వెళ్లి 5 లక్షలు అని,విలేకరుల సమావేశంలో 10 లక్షలు అని చెప్పి ఈ విధంగా రకరకాలుగా ప్రచారం చేసి మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు . తరువాత శెట్టర్ ల గురించి మేము కూడా మానవత్వం తో వారి ఆరోగ్య , ఆర్థిక పరిస్థితి ని అర్థం చేసుకుని రెండు నెలలు ఆగాము . ఆ తర్వాత మీరు షాప్ నడుపుతారా ? లేదా కాళీ చేస్తారా ? అని అడగగా వారి నుండి ఎటువంటి స్పందన రాలేదు . కానీ మాకు జీవనాధారం ఆ షట్టర్ . అలాగే నా భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేదు స్టైంత్ వేశారు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నామని వారికి పలుమార్లు చెప్పిన కానీ ఎటువంటి స్పందన లేదు . కావున మూడు రోజుల క్రితం వారికి తెలియజేసే సామాన్లు బయట పెట్టడం జరిగింది . వాటిలో 20 తుల్లాల్లో బంగారం ఉందని పోయిందని అబద్ధాలు చెబుతున్నారు . కొందరి వ్యక్తుల ప్రోత్సాహంతో నాతో సంబంధం లేని వ్యక్తుల పేర్లను ప్రసావిస్తూ మా పరువు ప్రతిష్టకు బంగం కలిగే విధంగా చేస్తున్నారని, న్యాయస్థానానికి వెళ్లి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు .

# పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం భారీ ప్రక్షాళన

**- 13 మంది ఐఏఎస్‌లతో పాటు 8 మంది ఐఎఫ్ఎస్‌లకు స్థానచలనం**

హైదరాబాద్: పరిపాలన సజావుగా సాగేందుకు ప్రభుత్వం భారీ ప్రక్షాళనను చేపట్టింది ఐఏఎస్‌లను బదిలీ చేయడంతో పాటు ఐఎఫ్ఎస్‌లను కూడా ప్రభుత్వం బదిలీ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. అందులో భాగంగా 13 మంది ఐఏఎస్‌లతో పాటు 8 మంది ఐఎఫ్ఎస్‌లకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్‌కు టూరిజం కల్చరల్ సెక్రటరీగా అదనంగా బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. బిసి వెల్ఫేర్ సెక్రటరీగా శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీగా అనితా రామచంద్రన్, జీహెచ్‌ఎంసి కమిషనర్‌గా ఇలంబర్తి, డిప్యూటీ సిఎం ప్రత్యేక కార్యదర్శిగా కొనసాగుతున్నకృష్ణ భాస్కర్‌ను ట్రాన్స్‌కో సిఎండీగా బాధ్యతలను అప్పగించారు. ఇక రవాణాశాఖ కమిషనర్‌గా సురేంద్ర మోహన్, పంచాయతీ రాజ్ డైరెక్టర్‌గా శ్రీజన, ఆయుష్ డైరెక్టర్‌గా చిట్టెం లక్ష్మి, ఆరోగ్యశ్రీ సీఈఓగా శివశంకర్, ఇంటర్మీడియట్ డైరెక్టర్‌గా కృష్ణ ఆదిత్య, కార్మిక శాఖ కమిషనర్‌గా సంజయ్ కుమార్, జిఏడి సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా హరికిరణ్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఐఎఫ్ఎస్‌లకు సంబంధించి ప్రియాంకవర్గీస్, శివాల రాంబాబు, డా.సునీల్ ఎస్.హైరమత్, ఎస్.వి.ప్రదీప్‌కుమార్ శెట్టి, పి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, జే.వసంత, నవీన్‌రెడ్డిలను ప్రభుత్వం బదిలీ చేసింది.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు కోసమే సర్వే

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్‌బీ రాబోయే రోజుల్లో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. యజమానికి ఇష్టమైతేనే వివిధ డాక్యుమెంట్ల వివరాలు సమర్పించాలని, సర్వేకు ప్రజలంతా సహకరిస్తున్నారని అన్నారు. కలెక్టరేట్ లో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.కరీంనగర్ నుండి అయిదుగురు మాస్టర్ ట్రైనర్లు రాష్ట్ర స్థాయిలో సర్వేపై శిక్షణ పొందారని తెలిపారు. 2011 సర్వే ఆధారంగా జిల్లాలో 1958 ఎన్యుమరేటర్ బ్లాగ్స్ ఉన్నాయని అన్నారు. ఒక్కొక్క బ్లాగ్ లో 150 ఇండ్లు ఉంటాయన్నారు. జనాభా పెరిగినందున ప్రస్తుతం 730 కొత్త ఈవిలు గుర్తించామని, అందువల్ల ఈవిల సంఖ్య సుమారు 2700కు చేరిందన్నారు. 175 ఇండ్లకు ఒక ఈవిగా జాబితా తయారు చేశామన్నారు. సుమారు 3 లక్షలా 30 వేల ఇండ్లు సర్వే చేయబోతున్నట్లు తెలిపారు. ఒక్కో ఈవికి ఒక్కొక్క ఎన్యుమరేటర్ చొప్పున మొత్తం 2700 ఎన్యుమరైటర్లను కేటాయించినట్లు తెలిపారు. పది మంది ఈవీలకు ఒక సూపర్వైజర్ పనిచేస్తారని అన్నారు. వీరి పైన మండల నోడల్ అధికారి ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. అంగన్వాడి టీచర్లు, ప్రాథమిక పాఠశాల టీచర్లు, ఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు, జూనియర్ అసిస్టెంట్లు సహా ఇతర ఉద్యోగులు ఈ సర్వేలో ఎన్యుమరేటర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను గుర్తించి తొమ్మిదో తేదీ నుండి సర్వే చేస్తున్నట్లు చెప్పారు. 11వ తేదీ సాయంత్రం నాటికి 18% ఇండ్ల సర్వే అనగా సుమారు 60 వేల 400 ఇండ్లు పూర్తయ్యాయని అన్నారు. జిల్లాస్థాయిలో జిల్లా ప్లానింగ్, రెవిన్యూ, పంచాయతీ అధికారులు సర్వే విధులను కోఆర్డినేషన్ చేస్తున్నట్టు తెలిపారు. ఒక్కో ఎన్యుమరెటర్ రోజుకు 20 ఇండ్ల చొప్పున సర్వే చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టబోయే వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు కోసం ఈ సర్వే ఉపయోగపడు తుందని, అందువల్ల ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటివరకు సర్వేకు సహకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లకు ఎలాంటి ఒరిజినల్, డూప్లికేట్ పత్రాలను ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అన్ని వివరాలు ఆప్షనల్ మాత్రమేనని, కుటుంబ యజమాని ఇవ్వాలనుకున్న వివరాలు మాత్రమే ఇవ్వవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు అందుబాటులో లేకున్నా, డోర్ లాక్ ఉన్న యజమానికి వీలైన సమయంలో సర్వే వివరాలు సేకరించాలని ఎన్యుమరేటర్లకు సూచించినట్లు తెలిపారు. తప్పిపోయిన ఇండ్లను తప్పకుండా గుర్తించి వారి వివరాలు కూడా సేకరిస్తామని తెలిపారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒక కుటుంబంలో ఎంతమంది నివాసం ఉన్నా వారికి వారికి వేరువేరుగా ఫారాలు నింపుతారని తెలిపారు.
ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ముఖ్య ప్రణాళిక అధికారి కొమురయ్య పాల్గొన్నారు.

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**- సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్..**
**- రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.**



గోదావరిఖని: రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. పాలకుర్తి మండలం గుంటూరుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించేలా చర్యలు

**- ట్రెస్సా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

పెద్దపల్లి: రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ×, ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, కోడా ప్రత్యేక అధికారి, రెవెన్యూ సిబ్బంది పై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు.
జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.
అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరఫున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో నిర్మాణం జరిగినప్పుడే పార్టీ పరిపుష్టత సాధిస్తుంది

**-బీజేపీ సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య**



మంథని: బూత్ స్థాయిలో నిర్మాణం జరిగినప్పుడే పార్టీ పరిపుష్టత సాధిస్తుందని బీజేపీ సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు.
మంగళవారం మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జరిగిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశం లో సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికల ద్వారా పోలింగ్ బూత్ కమిటీల ద్వారా గ్రామ అధ్యక్షులు,వారి ద్వారా మండల అధ్యక్షులను, వారి ద్వారా జిల్లా అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ బిజెపి పార్టీలో కొనసాగుతూ వస్తుందని అదే విధంగా ఇప్పుడు కూడా ఎన్నికలు నిర్వహించ నున్నని పార్టీ పటిష్టత కోసం బూత్ స్థాయి లో నిర్మాణం అయినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు మొదలుకొని పార్లమెంట్ వరకు పార్టీ పరిపుష్టత సాధిస్తుందని అందుకే ప్రతి కార్యకర్త సంస్థగత ప్రక్రియలో భాగస్వామ్యులు కావాలని తెలియ జేశారు.
అనంతరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆచరణకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలకు వచ్చిందని వాటిని ఎండగడుతూ డిసెంబర్ మొదటి వారంలో ప్రజా సమస్యలపై అసెంబ్లీ వారీగా యాత్రలు నిర్వహించనున్నమని గత పాలకుల పరిపాలనకు కాంగ్రెస్ పరిపాలనకు తేడా ఏమీలేదని పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుగా ఈ రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని, ప్రజా అభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు యాత్రలు చేపట్టనున్నమని తెలియజేశారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు ప్రభారీ ఆర్మూళ్ళ పోచం. జిల్లా ఎన్నికల సహాయాదికారి క్యాతం వెంకటరమణ,పోల్సని సంపత్ రావు,రామగుండం అసెంబ్లీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,మెర్గు హనుమంత్ గౌడ్, మచ్చగిరి రాము,స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాష్, ఆదిరెడ్డి,మోహనరావు, నాంపల్లి రమేష్ మండల అధ్యక్షులు ,ఇన్చార్జి లు,నాయకులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో కీచక టీచర్

హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని ఓ ప్రభుత్వ పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడు దారుణానికి ఒడిగట్టారు. ప్రభుత్వ పాఠశాలలో బాలబాలికలకు చదువు చెప్పాల్సిన కీచక ఉపాధ్యాయుడు కేవలం విద్యార్థినిలను టార్గెట్ చేసి తన కోరికలు తీర్చుకుంటున్నాడు. కేవలం అమ్మాయిలకు మాత్రమే స్పెషల్ క్లాసులు అంటూ స్కూల్ సమయం ముగిసినా అమ్మాయిలను క్లాస్ రూమ్ లోకి పిలిపించుకొని లైంగికంగా వేధిస్తున్నాడు.. దీంతో విద్యార్థినులు ఎవరికి చెప్పుకోలేక మదనపడు తూ.. మహిళా టీచర్లను ఆశ్రయించారు.. ఈ దారుణ ఘటన రాజేంద్రనగర్‌లోని బుద్వేల్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో చోటుచేసుకుంది.. జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఫిజిక్స్ టీచర్ గా పనిచేస్తున్న వేణుగోపాల్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. స్పెషల్ క్లాసులు అంటూ రాత్రి 8 గంటల వరకు అమ్మాయిలను ఇంటికి పంపించకుండా వేధింపులకు గురి చేశాడు. క్లాస్ రూమ్ లో అమ్మాయిలతో అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు ఇష్టం వచ్చినట్లు అమ్మాయిలపై చేయి వేస్తూ వెకిలి చేష్టలకు పాల్పడ్డాడు. దీంతో పలువురు విద్యార్థినులు విషయం ఎవరికీ చెప్పుకోవాలో తెలియక తమ మహిళా టీచర్లకు తెలియజేశారు. మహిళా టీచర్లు విద్యార్థులను తీసుకొని ప్రిన్సిపాల్ దగ్గరికి తీసుకెళ్లారు. దీంతో ప్రిన్సిపాల్ ను కూడా ఆయన అసభ్య పదజాలంతో దూషించాడు.దీంతో ఏం చేయాలో దిక్కుతోచని విద్యార్థులు జరిగిన విషయం మొత్తాన్ని తమ తల్లిదండ్రులకు చెప్పారు. పెద్ద ఎత్తున స్కూల్ వద్దకు చేరుకున్న విద్యార్థినుల కుటుంబసభ్యులు ఫిజిక్స్ టీచర్ వేణుగోపాల్ ను సస్పెండ్ చేయాలని కోరారు. అంతేకాకుండా పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు వేణుగోపాలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మరోవైపు లైంగిక ఆరోపణలు రావటంతో విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకం

కరీంనగర్: ఉత్తర తెలంగాణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఈ నెల ఆరో తేదీతో తో పట్టభద్రుల ఓట్ల నమోదు ప్రక్రియ ముగిసింది. అయితే అనుకున్న స్థాయిలో ఓట్లు నమోదు కాకపోవడంతో ఆశావాహులు నిరాశగా ఉన్నారు. అయితే ప్రధానపార్టీలు మాత్రం ఈ ఎమ్మెల్సీ సీటును కైవసం చేసుకునేందుకు కసరత్తు మొదలుపెట్టాయి. ఓటర్లను ఆకర్షించడానికి ఎవరి వ్యూహాలు వారు రెడీ చేసుకుంటున్నారు . ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసి.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే ప్రచారానికి తెర లేపడానికి పావులు కదుపుతున్నారు. ఉత్తర తెలంగాణలో త్వరలో జరగనున్న కరీంనగర్, అదిలాబాదు, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకోవడానికి ప్రధాన పక్షాలు వ్యూహ, ప్రతివ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ముందుగానే అభ్యర్థులను ఖరారు చేయడానికి కసరత్తు మొదలుపెట్టాయి. అధికార కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల వేటలో నిమగ్నం అయ్యాయి. కాంగ్రెస్ ఇప్పటికే ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను సేకరించింది. అదే విధంగా బిజేపి నలుగురు పేర్లతో అధిష్టానానికి జాబితాను పంపింది. బిఅర్ఎస్ మాత్రం ఎక్కడ కూడా హడావుడి చేయడం లేదు. పట్టభద్రుల లో ముప్పై నుండి ముప్పై ఐదు శాతం మాత్రమే ఓటును నమోదు చేసుకోవడంతో.. అభ్యర్థిత్వాలు ఆశిస్తున్న వారు నిరాశకు గురవుతున్నారు. ఈ ఎన్నికల్లో పోటీపై బీఆర్ఎస్ క్లారిటి ఇవ్వడం లేదు. ఒకరిద్దరూ నేతలు మాత్రం తాము బరిలో ఉంటామని ప్రచారం చేసుకుంటున్నారు. కాని బీఅర్ఎస్ నాయకత్వం నుండి వారికి ఎలాంటి సిగ్నెల్స్ లేవంట. కాంగ్రెస్, బిజేపి మాత్రం దూకుడు పెంచాయి. ఈ సీటుపై మరింత ఫోకస్ పెట్టి బలమైనా అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికల వరకు బలంగా ఉన్న బీఅర్ఎస్ తర్వాత ఢీలా పడిపోవడతో ఎమ్మెల్సీఎన్నికలలో ఆ పార్టీ వ్యూహం ఏంటో అంతుపట్టకుండా తయారైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకుంది. బిజేపీ సైతం ఉత్తర తెలంగాణలో నాలుగు ఎంపీ సీట్లతో పాటు, ఏడు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుని గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమైంది. లోక్‌సభ ఎన్నికల తరువాత జరగనున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నిక కాంగ్రెస్‌కి ప్రతిష్టాత్మకంగా మారింది. ఇంకా షెడ్యూల్ వెలువడని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్, బీజేపీలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి నుండే ఈ ప్రాంతం పైనా దృష్టి పెట్టింది.. కాంగ్రెస్ ఉత్తర తెలంగాణ కి చెందిన మంత్రులకు ఎన్నికల బాధ్యతలను అప్పగించినట్లు తెలిసింది. అలాగే కేంద్ర మంత్రిగా ఉన్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి ఈ ఎమ్మెల్సీ ఎన్నిక ఇజ్జత్ కా సవాల్‌లా మారిందంట. ఆయనతో పాటు నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ బీజేపీ ఎంపీలకు ఈ ఎన్నికల బాధ్యతలను అధిష్టానం అప్పగించిందంటున్నారు. నెలాఖరుకి కాంగ్రెస్, బీజేపీలు ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందంటున్నారు . ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీ స్టాండ్ ఏంటో మాత్రం ఎవరికీ అంతుపట్టడం లేదు. ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికకి సంబంధించి బీఆర్ఎస్ ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు. అయితే కాంగ్రెస్‌ని ఎదుర్కోవాలంటే తమకే సాధ్యమని స్థానిక గులాబీ నేతలు జబ్బలు చరుచుకుంటున్నారు . పోటీలోఎలాంటి డౌట్ లేదు , కదన రంగంలో నిలవడం గ్యారంటీ అని ప్రచారం చేసుకుంటున్నారు. మరి ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఎవరి తలరాత ఎలా రాస్తారో చూడాలి

# ఎన్యూమరేటర్లకు కొత్త కష్టాలు

కరీంనగర్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు వెల్లడించడానికి ప్రజలు నిరాకరిస్తుండటంతో ఎన్యూమరేటర్లు ఇక్కట్ల పాలవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వే సర్కార్ కు సవాల్ గా మారింది. అభ్యంతరకరమైన ప్రశ్నలతో సమాచారం ఇచ్చేందుకు కొందరు ముందుకు రావడం లేదు. సమాచారం సేకరించేందుకు వెళ్లిన వారికి జనం ప్రశ్నల వర్షం కురిపించడంతో ఎన్యూమరేటర్ లు ఇక్కట్ల పాలవుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకంగా ఓ గ్రామస్థులు సమగ్ర సర్వేను బహిష్కరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే కు ఆటంకాలు ఎదురు అవుతున్నాయి. ఈనెల 6 నుంచి ప్రారంభమైన సర్వేలో మొదటి మూడు రోజులు ఇంటింటా సమగ్ర సర్వేకు సంబంధించి ఎన్ని కుటుంబాలు ఉన్నాయో అన్ని స్టిక్కర్లు అంటించే ప్రక్రియ కొనసాగింది. శనివారం నుంచి కుటుంబాల వివరాలు సేకరించే సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చాలా చోట్ల ఆదివారం నుంచి సమగ్ర సర్వే మొదలయింది. సరిపడా స్టిక్కర్లు, ఫామ్స్ రాక నత్తనడకన సర్వే సాగుతుంది. సర్వేలో 75 ప్రశ్నావళిలో కొన్ని అంశాలకు సమాధానం చెప్పేందుకు జనం కొందరు ముందుకు రావడం లేదు. తమ ఆస్తులు, అప్పులు మీకెందుకని ప్రశ్నిస్తున్నారు. తమ రాజకీయ నేపథ్యం ప్రభుత్వానికి ఎందుకు? అంటున్నారు. ఎదురు ప్రశ్నలు వేయడం... అడిగిన సమాచారం ఇవ్వకపోవడంతో ఒక్కో కుటుంబం వివరాలు సేకరించేందుకు ఎన్యూమరేటర్లకు 40 నుంచి 60 నిముషాల టైమ్ పడుతుంది. దీంతో రోజుకు ఒక్కో ఎన్యూమరేటర్ పది కుటుంబాల వివరాల కంటే ఎక్కువ సేకరించలేకపోతున్నారు. సర్వే తమకు సమస్యగా మారి ఇబ్బందులు ఎదుర్కొక తప్పడం లేదంటున్నారు ఎన్యూమరేటర్లు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 1958 ఎన్యూమరేట్ బ్లాక్ లు ఒక్కొక్క బ్లాక్ లో 175 కుటుంబాలు ఉండగా 1964 మంది ఎన్యూమరేటర్ లు సర్వే విధుల్లో ఉన్నారు. గడిచిన రెండు రోజుల్లో 20 వేల కుటుంబాల వివరాలు కూడా సేకరించలేకపోయారు. ఇలా అయితే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకు ఎన్ని రోజులు పడుతుందో అర్థం కావడం లేదంటున్నారు ఎన్యూమరేటర్లు. గ్రామ సరిహద్దుల వివాదం సమగ్ర సర్వేకు అడ్డంకిగా మారింది. సరిహద్దు విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెంకట్రావుపల్లె గ్రామస్తులు ఇంటింటి కుటుంబ సర్వేను బహిష్కరించారు. స్టిక్కర్లు వేయనీయలేదు.. సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్ లకు అధికారులకు వివరాలు చెప్పడం లేదు. సర్వేను సాగనివ్వలేదు. ఇటీవల గ్రామ సరిహద్దులు మార్చుతూ గెజిట్ వచ్చింది. గ్రామస్తులు దానిని వ్యతిరేకిస్తూ నెల క్రితం ఎంపీడీవో, తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా స్పందన రాకపోవడంతో ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేకు దూరంగా ఉన్నారు. సిరిసిల్ల ఆర్డీవో వెంకటఉపేందర్ రెడ్డి గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామ సరిహద్దు ప్రాంతాన్ని పరిశీలించి, మళ్లీ సర్వే చేయిద్దామని.. కుటుంబ సర్వేకు సహకరించాలని కోరారు. కానీ సరిహద్దును రీసర్వే చేశాకే సర్వేకు సహకరిస్తామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

# వామ్మో... ఏం పిచ్చి రీల్స్ కోసం రూ.15 కోట్లా

హైదరాబాద్: ప్రభుత్వ భూములను అమ్మటం.. అలా వచ్చిన డబ్బుతో దీర్ఘకాలిక పనులు చేయకుండా.. ఏదో ఒక పథకానికి కొంతమేర ఖర్చుచేసి.. మిగతావన్నీ రకరకాల పేర్లతో దండుకోవడం సర్వసాధారణంగా మారింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం ఉదంతం కళ్ళ ముందు కనిపిస్తోంది. హర్యాన ఆర్థిక ఇబ్బందులు సజీవ సాక్షాత్కారం లాగా నిలుస్తోంది. అయినప్పటికీ మిగతా రాష్ట్రాల నేతలు మారడం లేదు. అందువల్లే మన దేశం ఆర్థికంగా ఎదలేక పోతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో 2023–24 కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఒక జీవో సంచలనం సృష్టిస్తోంది.. అందులో బడ్జెట్ కేటాయింపులకు సంబంధించిన వివరాలు కళ్ళు బైర్లు కమ్మేలా చేస్తున్నాయి. అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ప్రచారం కోసం ఏకంగా 15 కోట్లు ఖర్చు చేయడం.. అవి కూడా సోషల్ మీడియాలో రీల్స్ చేసే బ్యాచ్ కోసం తగలబెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.. జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ నుంచి విడుదలైన ఈ జీవో లో రీల్స్ కోసం 15 కోట్లు ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఖర్చు చేస్తున్నట్టు ప్రకటించడం విశేషం.. వాస్తవానికి ఏ ప్రభుత్వానికైనా ప్రచార పిచ్చి ఉంటుంది. ఇందులో కాదనడానికి లేదు. కానీ సోషల్ మీడియాలో రీల్స్ బ్యాచ్ కోసం 15 కోట్లు ఖర్చు చేయడమే సంచలనంగా మారింది. ఈ జీవోలో రీల్స్ కోసమని ప్రత్యేకంగా చెప్పనప్పటికీ.. ఆ డబ్బు మొత్తం అందుకోసమేనని.. నాడు ఈ వ్యవహారం వెనుక "కొ. ది" అనే పేరున్న వ్యక్తి చక్రం తిప్పారని ప్రచారం జరుగుతోంది..నాటి ప్రభుత్వం ప్రచారం కోసం విపరీతంగా డబ్బులు ఖర్చు చేయడం పట్ల కాంగ్రెస్ నేతలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. " అప్పటి షాడో ముఖ్యమంత్రికి ఓ వ్యక్తి అత్యంత దగ్గరగా ఉండేవాడు. ఆయన డిజిటల్ మీడియాను పర్యవేక్షించేవాడు. దానిని పూర్తిగా భారత రాష్ట్ర సమితికి అనుకూలంగా పనిచేసే విభాగంగా మార్చాడు. దీంతో అందులో అతడు ఇష్టారాజ్యం సాగిపోయింది. పైగా సోషల్ మీడియాలో రీల్స్ చేసే వ్యక్తులకు 30 సెకండ్లకు లక్ష చొప్పున ఇచ్చి.. ఆ పని పూర్తి చేయించారు. ఇందుకోసం ప్రభుత్వ డబ్బులు ఖర్చు పెట్టారు. నాటి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నే ఇందుకు సాక్ష్యం. మొత్తంగా చూస్తే ఫ్లాగ్ షిప్ పథకాల ప్రచారమని చెప్పి ఇలా ప్రభుత్వ డబ్బులు అడ్డగోలుగా ఖర్చు చేశారు. ఇది శాంపిల్ మాత్రమే. ఇలాంటివి చాలా ఉన్నాయి. ఇవన్నీ మర్చిపోయి మా మీద విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ ప్రజలకు అన్ని గుర్తుకే ఉన్నాయి. అందువల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు. పార్లమెంట్లో సున్నా ఇచ్చారు. అయినప్పటికీ ఆ పార్టీ నాయకులు మా మీద విమర్శలు చేస్తున్నారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారు. ప్రజలన్నీ గమనిస్తూనే ఉన్నారు. మళ్లీ కర్రుకాల్చి వాత పెడతారని" కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. అయితే నాటి ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీని కాంగ్రెస్ నాయకులు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా పోస్ట్ చేస్తున్నారు. అయితే దీనిపై నాడు అధికారంలో ఉన్న పార్టీ ఇంతవరకు స్పందించకపోవడం విశేషం.

# ఫోన్ కోసం న్యాయవాదిపై కత్తితో దాడి

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో మొబైల్ చోరీలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రోజుకి వందల మొబైల్‌లో చోరీకి గురవుతున్నాయి. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లకు క్యూ కడుతున్నారు. మొబైల్ చోరీలకు పాల్పడుతున్నటువంటి ముఠాలపై ఇప్పటికే ఫోకస్ పెట్టిన పోలీసులు పెద్ద మొత్తంలో మొబైల్ ఫోన్ల రికవరీని కూడా చేస్తున్నారు. కానీ చోరీలు మాత్రం ఆగడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి బైకులపై తిరుగుతూ ఒంటరిగా ఉన్నటువంటి వాళ్ళని టార్గెట్ గా చేసుకుని వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. ఎదురు తిరిగిన వారిపై కత్తులతో దాడి చేసి బైక్లపై పరారవుతున్నారు. ఈ మధ్యకాలంలో మొబైల్ ఫోన్లో పై ఫోకస్ పెట్టిన పోలీసులు కొన్ని వందల ఫోన్లను రికవరీ కూడా చేశారు అయినా ఫోన్లో చోరీ మాత్రం ఆగడం లేదు.. హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం కళ్యాణ్ అనే న్యాయవాది తన పెంపుడు కుక్కతో వాకింగ్ చేసేందుకు బయటకు వచ్చారు. ఐమాక్స్ వద్ద ఫోన్ మాట్లాడుతూ తన కుక్కని పట్టుకొని ఒంటరిగా నడుస్తూ వెళ్తున్నారు. ఇంతలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు యాక్టివా మీద రావడం జరిగింది. అనంతరం న్యాయవాదితో మాట్లాడుతున్నట్లుగా నటించారు. ఇంతలోనే హఠాత్తు పరిణామం. వారి వెంట తీసుకొచ్చిన కత్తితో చేయి మీద దాడి చేశారు. తేరుకునేలోపే న్యాయవాది చేతిలోని సెల్‌ఫోన్ లాక్కొని ద్విచక్ర వాహనంపై పారిపోయారు దుండగులు. దీంతో న్యాయవాది చేతికి స్వల్ప గాయాలయ్యాయి. రాష్ట్ర సచివాలయానికి కూతవేటు దూరంలో జరిగిన ఈ సంఘటన ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. సంఘటన స్థలానికి చేరుకున్న ఖైరతాబాద్ పోలీసులు న్యాయవాది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒకవైపు మొబైల్ చోరీ ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నప్పటికీ, పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు దుండగులు వచ్చిన రూట్లను సీసీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు.

# షవర్మ తిని అనారోగ్యం పాలు

రంగారెడ్డి: మేడ్చల్ జిల్లాలో షవర్మ తిని పలువురు అస్వస్థతకు గురయ్యారు. లోతుకుంట గ్రీన్ హౌస్ లో షవర్మ తిన్న వారు అస్వస్థతకు గురయ్యారు. షవర్మ తిన్న కొన్ని గంటల్లోనే వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, గ్రిల్ హౌస్ లో ఇటీవల షవర్మ తిన్న వారు కూడా అస్వస్థతకు గురి కావడంతో.. అధికారులు రంగంలోకి దిగారు. గ్రిల్ హౌస్ ను తాత్కాలికంగా మూసివేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ కు సంబంధించిన అంశంలో ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయి. చాలా హోటల్స్ లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. కిచెన్ లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కిచెన్ లో ఎలుకలు, బొద్దింకలు తిరుగుతున్నాయి. ఎక్స్ పైరీ అయిన ఆహార పదార్థాలు, కుళ్లిన కూరగాయలతోనే వంటకాలు చేసి కస్టమర్లకు పెడుతున్నారు. ఇవి తిన్న కస్టమర్లు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో పరిస్థితి విషమించి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. తాజాగా అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే లోతుకుంటలోని గ్రిల్ హౌస్ షవర్మాలో ఫుడ్ తినడం వల్ల అస్వస్థతకు గురైనట్లు చెబుతున్నారు. నెల రోజుల క్రితం కూడా గ్రిల్ హౌస్ కు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. దాంతో నిర్వాహకులు కొన్ని రోజుల పాటు మూసివేశారు. ఆ తర్వాత ఓపెన్ చేశారు. ఆ తర్వాత అక్కడ తిన్న వారు కూడా అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. దీంతో స్పందించిన అధికారులు గ్రిల్ హౌస్ కు తాళాలు వేశారు. కాగా, ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ తరహా ఘటనలు తరుచుగా వెలుగు చూస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని, పరిశుభ్రత పాటించడం లేదని అంటున్నారు. ఆహారం తయారు చేసే ప్రాంతం అపరిశుభ్రంగా ఉన్నా, కల్తీ ఆహార పదార్థాలు వినియోగిస్తున్నా చర్యలు తీసుకోవడం లేదంటున్నారు.

# మూడు నెలల ముందే నుంచి ఎన్నికల హడావిడి

అదిలాబాద్: తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్సీగా ఎంపికైన కాంగ్రెస్ సీనియర్ నేత టి జీవన్ రెడ్డి పదవీకాలం పూర్తి కానుంది. ఆ స్థానంలో కొత్తవారిని ఎన్నుకునేందుకు వీలుగా ఎన్నికలు నిర్వహించనుంది. ఎన్నికల కసరత్తును ఎలక్షన్ కమిషన్ ఇప్పటికే ప్రారంభించింది. ఓటర్ల జాబితా కోసం ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించింది. డిసెంబర్ 12న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి 2025 మార్చి నెలలో ఎమ్మెల్సీ పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో ఇప్పటినుంచే తమ ప్రచారాలు ప్రారంభించారు. అయితే ఈసారి జరగబోయే పట్టభద్రుల ఎన్నికలు గతంలో కంటే అధిక పోటీ ఇచ్చేందుకు అన్ని రంగాల వారు సిద్ధమవుతున్నారు. ముందస్తు కసరత్తు ప్రారంభించారు.

ప్రముఖ వ్యాపారవేత్త ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ, ప్రముఖ వైద్యుడు మాజీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్.రావు, కరీంనగర్ మాజీ మేయర్ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, డాక్టర్ చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు కొలసాని సుగుణాకర్ రావు, ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తికరంగా ఉన్నట్టు తెలుస్తుంది. అయితే రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఈసారి గట్టి పోటీ ఇచ్చేందుకు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారాలను ప్రారంభించారు. ప్రధాన పార్టీల విషయాలకు వస్తే బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ సివిల్ సప్లై చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ బీజేపీ నుంచి జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుగుణాకర్‌రావుకు ఛాన్స్ ఉందని తెలుస్తోంది. పార్టీ నుంచి కూడా వారికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు. కాంగ్రెస్‌లో మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన ప్రొఫెసర్ ప్రసన్న హరి కిషోర్‌కి లేక సొంత సామాజిక వర్గానికి చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇస్తుందా? లేదా ఇంకా వేరే వాళ్లకు ఛాన్స్ ఇస్తారా అన్నది ప్రస్తుతానికి ప్రశ్నార్థకం. అయితే జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఇద్దరు బిసి సామాజిక వర్గానికి చెందిన వారు మరో ఇద్దరు ఓసి సామాజిక వర్గానికి చెందినవారు పోటీల్లో నిలవడం ఆసక్తికరంగా మారింది. గతంలో పట్టబదుల పక్షాన నాయకులు పోరాడిన న్యాయం జరగలేదని ఒక అసంతృప్తి పట్టభద్రుల్లో నెలకొంది. అయితే ఈసారి అలా కాకుండా పట్టభద్రుల పక్షాన ఉండి తమ సమస్యలపై పోరాడే వాళ్లను ఎన్నుకోవాలని పట్టభద్రులు ఆలోచిస్తున్నారు. కానీ ఈసారి జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ఓటర్లకు పెద్ద చిక్కు వచ్చి పడింది. ఎవరికి ఓటు వేయాలి అనే ఒక ప్రశ్న ఓటర్లలో చిన్న ఆందోళన తీసుకువచ్చింది. ప్రముఖ అపరవేత్త ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉత్కూరి నరేందర్ రెడ్డికి ఓటు వేయాల లేక మాజీ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్.రావుకు గెలిపిద్దామా లేక బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణను ఎన్నుకుందామా అనే అనే సందిగ్ధంలో ఓటర్లు ఉన్నట్లు తెలుస్తుంది. ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డికి కొంతవరకు వ్యతిరేకత ఉన్నట్టు తెలుస్తుంది. ఇక మాజీ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఎన్.రావు తన సామాజిక సేవ భావంతో ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రొఫెసర్‌గా అనుభవం కలిగిన ప్రసన్న హరికృష్ణ విద్యార్థుల్లో మంచి పేరున్న వ్యక్తిగా తెలుస్తుంది. బిఅర్ఎస్ పార్టీ నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ న్యాయవాదిగా అనుభవంతోపాటు కరీంనగర్ మేయర్‌గా అనుభవం కలిగిన వారు. వైద్యరంగంలో రాణిస్తున్న డాక్టర్ బి.ఎన్.రావు, న్యాయవాదిగా అనుభవం కలిగిన సర్దార్ రవీందర్ సింగ్, విద్యారంగంలో అనుభవం కలిగిన ప్రొఫెసర్ ప్రసన్న హరి కిషోర్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ప్రచారాలు జోరుగా చేస్తున్నారు. వీరిలో ఎవరికి టికెట్ వస్తుంది పట్టభద్రుడి అభిమానాన్ని ఎవరు గెలుచుకుంటారనేది మాత్రం ఆసక్తిగా మారింది.

# హైదరాబాద్ లో రియల్ ఆఫర్లు...

హైదరాబాద్: హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం ఒకరకంగా ఇబ్బందులు పడుతుంది. కొనేవారు లేక అనేక ఫ్లాట్లు మిగిలిపోతున్నాయి. దీంతో బిల్డర్లు భారీ ఆఫర్లను ప్రకటిస్తున్నారు. నిర్మాణాలు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో పాటు కొనుగోలు చేసే వారి సంఖ్య కూడా తగ్గింది. దీనికి అనేక కారణాలున్నాయి. ఒకవైపు రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగిరం జరుగుతుండటంతో పాటు ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో కొంత రియల్ ఎస్టేట్ ఏపీ వైపు మళ్లిందని చెబుతున్నారు. ప్రధానంగా విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లో కొంత రియల్ రంగం ఊపందుకుందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ లో కొంత పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య తగ్గింది. ఎక్కువ మంది పారిశ్రామికవేత్తలు, రియల్టర్లు కూడా ప్రస్తుతం హైదరాబాద్ వైపు కాకుండా అమరావతి, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం ప్రాంతాల వైపు చూస్తున్నారన్నది కొంత మేరకు వాస్తవం. విశాఖ చుట్టుపక్కల శ్రీకాకుళం వరకూ వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ కంపెనీలు అక్కడ దుకాణాలు తెరిచాయి. అదే సమయంలో అక్కడ భూముల ధరలు తక్కువగా ఉండటంతో పెద్దయెత్తున భూములను కొనుగోలు చేసిన రియల్టర్లు భారీగా వెంచర్లు వేశారు. అయితే హైదరాబాద్ నగరంలో అంతకు ముందు వేసిన వెంచర్లు అలాగే ఉండిపోయాయి. కొన్ని అసంపూర్తి నిర్మాణాలు కాగా, మరికొన్ని పూర్తయిన ఫ్లాట్లు కూడా అమ్ముడు పోక రియల్టర్లు భారీ ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుగా ఫ్లాట్ ను బుక్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ లో రాయితీలు కల్పిస్తామని కొందరు, మాడ్యులర్ కిచెన్ ఫ్రీగా చేయిస్తామని మరికొందరు, కారు పార్కింగ్ ఫ్రీ అంటూ ఇంకొందరు భారీ ఆఫర్లను ప్రకటిస్తున్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు ఒడిదుడుకులు ఎదుర్కొనడంతో ఎక్కువ మంది ఇళ్లపై పెట్టుబడి పెట్టేందుకు సాహసించడం లేదన్న అభిప్రాయం వెలువడుతుంది. అందుకే భారీ ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. కొందరు బిల్డర్లయితే వుడ్ వర్క్ కూడా తామే చేయించి సిద్ధం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని చూస్తున్నాయి. కొందరు అసంపూర్తిగా ఉన్న నిర్మాణాల వెంచర్లలో అయితే ఈఎంఐలు ఏడాది పాటు తామే కడతామని కూడా ఆఫర్లు ఇస్తున్నాయి. ఇలా గతంలో ఎన్నడూ లేని ఆఫర్లు రియల్ రంగంలో కనిపిస్తున్నాయి. అయినా సరే కొనుగోళ్లకు ఎవరూ ముందుకు రావడం లేదు. అయితే కొత్త ఏడాది నుంచి హైదరాబాద్ లో రియల్ బూమ్ పెరుగుతుందన్న అంచనాలు వినపడుతున్నాయి.

# వాత్సల్య తో కోట్లు...

హైదరాబాద్: చిన్నారులకు బంగారు భవిష్యత్తు అందించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పిఎస్ వాత్సల్య యోజనను ప్రారంభించారు. ఎన్‌పిఎస్ వాత్సల్య స్కీమ్‌కు సబ్‌స్క్రయిబ్ చేసుకోవడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్‌పిఎస్ వాత్సల్య అనేది తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చిన్నప్పటి నుండి పెట్టుబడి పెట్టే పథకం. ఇక్కడ దీర్ఘకాలంలో మంచి రాబడి వస్తుంది. కాంపౌండింగ్ ఎఫెక్ట్ అంటే చక్రవడ్డీ కారణంగా పెట్టుబడిపై బహుళ రాబడి లభిస్తుంది. ఇందులో ఇన్వెస్ట్ చేసిన తర్వాత.. రిటైర్మెంట్ తర్వాత.. ఎన్ పీఎస్ ఫండ్ నుంచి ఒకేసారి 60 శాతం వరకు విత్ డ్రా చేసుకోవచ్చు. మిగిలిన 40 శాతం మొత్తాన్ని యాన్యుటీ స్కీమ్‌లలో కొనుగోలు చేయాలి. దీంతో పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా పెన్షన్ రూపంలో డబ్బులు పొందవచ్చు. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు 18 ఏళ్లలోపు పిల్లల పేరిట ఈ వాత్సల్య ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ. 1000తో ఖాతా తెరవవచ్చు. గరిష్ట పరిమితి లేదు. ప్రధాన బ్యాంకులు, పోస్టాఫీసులు, పెన్షన్ ఫండ్‌లు లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ఇ–ఎన్‌పిఎస్‌లలో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. సంరక్షకుడు లేదా తల్లిదండ్రుల గుర్తింపు, చిరునామా రుజువు అవసరం. మైనర్ పుట్టిన తేదీ రుజువు అవసరం. ఇది అకౌంట్ ఓపెన్ చేసినప్పుడు ఎన్‌పీఎస్ వాత్సల్యగా ఉంటుంది. అదే పిల్లలు మేజర్లుగా మారిన తర్వాత.. సాధారణ ఎన్ పీఎస్ ఖాతాగా కొనసాగుతుంది. ఆ తర్వాత కూడా ఈ ఖాతాను కొనసాగించవచ్చు. పదవీ విరమణ వయస్సు వరకు ఇందులో పెట్టుబడి పెట్టడం వల్ల దీర్ఘకాలంలో మంచి ఆదాయం వస్తుంది. ఇది చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. దేశంలోని ప్రజలందరికీ సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 2004లో ఎన్‌పీఎస్ పథకాన్ని ప్రారంభించగా.. ఇక్కడ మంచి పన్ను ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరంలో గరిష్ట పెట్టుబడి రూ. 2 లక్షల వరకు పన్ను తగ్గించవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడి పథకంగా బాగా ప్రాచుర్యం పొందిన ఈ పథకం ఇప్పుడు విస్తరించి చిన్న పిల్లలకు కూడా అందుబాటులోకి వచ్చింది.

రూ.5వేలు పెడితే 65కోట్లు

మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండేలా కేంద్ర ప్రభుత్వం 'ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని' అమల్లోకి తెచ్చింది. 0–17 ఏళ్లలోపు పిల్లల పేరిట ఖాతా తెరవాలి. మీ పిల్లలకు ప్రతి నెలా రూ.5 వేలు పొదుపు చేస్తే సరిపోతుంది. బిడ్డకు 18 ఏళ్లు వచ్చినప్పుడు, వారు ఏటా 12శాతం రాబడితో రూ.40 లక్షలు అందుకుంటారు. మీరు 60 సంవత్సరాల వరకు పొదుపు చేస్తే రూ. 64.5 కోట్లు పొందవచ్చు.

× చిన్న వయస్సు నుండే ఈ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చు.

× ఇందులో మీరు చక్రవడ్డీ ప్రయోజనాన్ని పొందవచ్చు. అంటే.. ఏటా సంపద పెరుగుతూ ఉంటుంది.

× మీరు మైనర్‌గా ఉన్నప్పుడే ఈ వాత్సల్య పథకాన్ని ప్రారంభించడం ద్వారా పదవీ విరమణ నాటికి భారీ మొత్తంలో నిధులు పోగుపడతాయని చెప్పవచ్చు.

× చిన్న పిల్లలు పొదుపు చేయడం అలవాటు చేసుకోవచ్చు.

## కోచ్‌గా 'పాలబుగ్గల' పార్థీవ్..
# గుజరాత్ బ్యాటింగ్ అదిరిపోయేనా..?

మాజీ చాంపియన గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌లో టైటిల్ లక్ష్యంగా సిద్ధమవుతోంది. యువకెరటం శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టును గాడిన పెట్టేందుకు యాజమాన్యం కొత్త బ్యాటింగ్ కోచ్‌ను నియమించింది.
మీడియాలో వస్తున్న కథనాలను నిజం చేస్తూ భారత జట్టు మాజీ వికెట్ కీపర్ పార్థీవ్ పటేల్ కు అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది.
ఐపీఎల్‌లో ఆటగాడిగా, ఆపై టాలెంట్ స్కౌట్‌గా ముంబై ఇండియన్స్ జట్టుకు సేవలందించిన పార్థీవ్ ఇక గుజరాత్ బ్యాటింగ్ యూనిట్‌ను చక్కదిద్దనున్నాడు. 'భారత జట్టు వికెట్ కీపర్‌గా, బ్యాటర్‌గా పార్థీవ్ పటేల్‌కు 17 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. అతడి అనుభవం, తెలివితేటలను జట్టుకు ఎంతో ఉపయోగపడతాయి అని పార్థీవ్ పటేల్ నియామకాన్ని ఖరారు చేస్తూ గుజరాత్ ఫ్రాంచైజీ ఎక్స్‌లో అధికారికంగా పోస్ట్ పెట్టింది.
గుజరాత్ టైటాన్స్ 18వ సీజన్‌కు సన్నద్ధం అవుతున్న వేళ పార్థీవ్ పటేల్ అనుభవం ఆ జట్టుకు ఎంతో ఉపకరించనుంది. పరిస్థితులను వేగంగా అర్థం చేసుకోగల పార్థీవ్.. యువక్రికెటర్లకు మార్గనిర్దేశనం చేయగలడు. అతడి రాకతో గుజరాత్ కోచింగ్ సిబ్బంది బలంగా మారనుంది అని గుజరాత్ వెల్లడించింది. పాలబుగ్గల పార్థీవ్‌కు భారత పిచ్‌లపై చక్కని అవగాహన ఉంది. అతడు 2018లో చివరిసారిగా ఐపీఎల్ ఆడాడు. ఆపై బ్యాటింగ్ కన్సల్టెంట్, కోచ్, టాలెంట్ స్కౌట్.. ఇలా పలు బాధ్యతలు నిర్వర్తించాడు.

అరంగేట్రంలోనే కప్




ఐపీఎల్ అరంగేట్రంలోనే కప్ కొట్టిన గుజరాత్ మరుసటి ఏడాదీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. తొలిసారి కప్ అందించిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి తన మ్యాజిక్ చేసినా జట్టుకు ట్రోఫీ మాత్రం దక్కలేదు. అంతలోనే ముంబై ఇండియన్స్ అతడిని కొనేసి.. కెప్టెన్సీ అప్పగించింది. ఆ పరిస్థితుల్లో గుజరాత్‌కు యువకెరటం శుభ్‌మన్ గిల్ పెద్ద దిక్కయ్యాడు.
కెప్టెన్‌గా అనుభవం లేని గిల్ సారథ్యంలో గుజరాత్ 17వ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేదు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం.. ప్రధాన ఆటగాళ్లు సాహా, మిల్లర్, విజయ్ శంకర్‌లు విఫలమవ్వడం.. కెప్టెన్‌గా గిల్‌పై భారం పడడం.. ఇవన్నీ కలిసి గుజరాత్ ప్లే ఆఫ్స్ అవకాశాల్ని దెబ్బ తీశాయి. దాంతో, 18 వ సీజన్‌లో ట్రోఫీ లక్ష్యంగా గుజరాత్ వ్యూహాలు రచిస్తోంది. అందుకు తగ్గట్టే కోచింగ్ టీమ్‌ను బలోపేతం చేసుకుంటోంది.

## చరిత్ర సృష్టించనున్న వరుణ్ చక్రవర్తి..
# ఆల్‌టైమ్ రికార్డ్‌పై కన్నేసిన మిస్టరీ స్పిన్నర్!

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చరిత్ర సృష్టించనున్నాడు. టీ20 క్రికెట్‌లో మరో రెండు వికెట్లు తీస్తే టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డ్‌ను సొంతం చేసుకోనున్నాడు. ప్రస్తుతం సౌతాఫ్రికా పర్యటనలో ఉన్న వరుణ్ చక్రవర్తి.. ఆ జట్టుతో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌లో దుమ్మురేపుతున్నాడు. తొలి టీ20లో మూడు వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి రెండో టీ20లో ఐదు వికెట్లు పడగొట్టాడు. మొత్తం రెండు మ్యాచ్‌ల్లో 5.25 ఎకానమీతో 8 వికెట్లు తీసాడు. బుధవారం రాత్రి జరిగే మూడో టీ20లో మరో రెండు వికెట్లు తీస్తే.. టీమిండియా తరపున ఓ ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్‌గా చరిత్రకెక్కుతాడు. ఈ క్రమంలో వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను అధిగమిస్తాడు. 2016లో శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో అశ్విన్ 9 వికెట్లు తీసాడు. ఆ తర్వాత మరే స్పిన్నర్ కూడా ఈ రికార్డ్‌ను అధిగమించలేదు. ఆ అవకాశం వరుణ్ చక్రవర్తికి దక్కింది. పేస్ అనుకూలంగా ఉండే సఫారీ పిచ్‌లపై వరుణ్ చక్రవర్తి తన మిస్టరీ స్పిన్‌తో దుమ్మురేపుతున్నాడు.రెండో టీ20లో బ్యాటింగ్ వైఫల్యంతో టీమిండియా 124 పరుగులకే పరిమితమైనా..వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లతో సత్తా చాటి విజయవకాశాలు సృష్టించాడు. రెండు టీ20ల్లో సౌతాఫ్రికా డేంజరస్ బ్యాటర్స్ హెన్రీచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌లను




వరుణ్ చక్రవర్తి పెవిలియన్ చేర్చాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న ఈ మిస్టరీ స్పిన్నర్ పేస్‌కు అనుకూలంగా ఉండే సెంచరూరియన్ వికెట్‌పై ఎలా రాణిస్తాడో చూడాలి.సౌతాఫ్రికా పర్యటనను విజయంతో ఆరంభించి, ఆపై రెండో మ్యాచ్‌లో ఓడిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్దమైంది. బుధవారం రాత్రి 8.30 గంటలకు సెంచూరియన్ వేదికగా జరగనున్న మూడో టీ20లో ఆతిథ్య సౌతాఫ్రికాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టుకు సిరీస్‌పై పట్టు చిక్కుతుంది. ఓడితే మాత్రం సీరిస్ సాధించే అవకాశం ఉండదు. ఈ క్రమంలోనే ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి.

# ఆస్ట్రేలియాపై విధ్వంసం.. వరల్డ్ నెం.1 బౌలర్‌గా పాకిస్థాన్ పేసర్

పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది గాడిలో పడ్డాడు. ఏడాది కాలంగా విఫమవుతున్న ఈ పాక్ పేసర్.. తన పాత ఫామ్ ను అందుకున్నాడు. ఇటీవలే జరిగిన ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ లో అదరగొట్టి ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు.
దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ ను వెనక్కి నెట్టి అఫ్రిది టాప్ లోకి దూసుకెళ్లాడు. ఆసీస్ తో సిరీస్ కు ముందు నాలుగో స్థానంలో ఉన్న అఫ్రిది.. మూడు స్థానాలు ఎగబాకడం విశేషం.
ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో అఫ్రిది 8 వికెట్లు పడగొట్టాడు. అతని సగటు 12.62 కాగా.. ఎకానమీ కేవలం 3.76 గా ఉంది. 2023 వన్డే ప్రపంచకప్ సమయంలో అఫ్రిది నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. రషీద్ ఖాన్, కేశవ్ మహరాజ్ వరుసగా రెండు మూడు స్థానాల్లో ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ నాలుగో స్థానంలో ఉండగా.. బుమ్రా ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. సిరాజ్ 8 వ స్థానంలో నిలిచాడు.
వన్డే బ్యాటింగ్ విషయానికి వస్తే పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ తొలి స్థానంలో కొనసాగుతున్నాడు. భారత ఆటగాళ్లు రోహిత్ శర్మ, శుభమాన్ గిల్, విరాట్ కోహ్లీ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నారు. టీమ్స్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే భారత్ అగ్ర స్థానంలో ఉంది. ఆస్ట్రేలియాపై సిరీస్ గెలిచిన పాకిస్థాన్ మూడు స్థానంలో ఉండగా.. ఆసీస్ రెండో స్థానంలో నిలిచింది.

## డివిలియర్స్, కోహ్లీ కాదు బౌలర్లు
# అందరూ అతనికి భయపడతారు: క్లాసెన్

ఆధునిక టీ20 క్రికెట్‌లో అత్యుత్తమ టీ20 బ్యాట్స్‌మెన్‌లలో దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ ఒకడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అయిన క్లాసెన్ ధనాధన్ బ్యాటింగ్ చేయడంలో దిట్ట.
మిడిలార్డర్‌లో బ్యాట్స్‌మెన్‌గా ఆడుతున్న క్లాసెన్ ప్రస్తుతం భారత సిరీస్‌లో మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. వచ్చే రెండు మ్యాచ్‌లలో క్లాసెన్ నుంచి మంచి ఇన్నింగ్స్ ను ఆశించవచ్చు. కాగా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ క్లాసన్ ను అత్యధిక ధరకు రిటైన్ చేసుకుంది. క్లాసెన్ గత సీజన్ లో %హా=ఎ% తరఫున అదరగొట్టాడు.



తాజాగా జియో తో జరిగిన ఇంటర్వ్యూలో క్లాసెన్ మాట్లాడుతూ టీ20 లో డెంజరేస్ బ్యాట్స్మెన్ ఎవరో చెప్పాడు. ఎవరిని టీ20 ఫార్మాట్‌లో గోట్ (గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్) గా భావిస్తారో అని ప్రశ్నించగా, క్లాసెన్ ఎలాంటి సందేహం లేకుండా భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేరును చెప్పాడు. 'నా అభిప్రాయం ప్రకారం %ాఖ% (సూర్యకుమార్ యాదవ్) మంచి ఆప్షన్ అవుతాడు' అని పేర్కొన్నాడు. సూర్యకుమార్ ఆడే ఒక ప్రత్యేక షాట్ తనకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటుందని, కానీ ఆ షాట్ ఆడే విషయంలో వెనకడుగు వేస్తానన్నాడు. 'సూర్య ఆడే ఫైన్ లెగ్ మీద షాట్ నన్ను ఎప్పుడూ ఆకర్షిస్తుంది, అని చెప్పాడు క్లాసెన్.
ప్రస్తుతం అత్యుత్తమ టీ20 బ్యాట్స్‌మెన్‌లలో సూర్యకుమార్ యాదవ్ ఒకడు. 150 ప్లస్ స్ట్రయిక్ రేట్ తో బ్యాటింగ్ చేయడం సూర్యకు క్యాట్ వాక్ చేసినంత ఈజీ. డివిలియర్స్ మాదిరిగానే సూర్యకుమార్ యాదవ్ కూడా 360-డిగ్రీల్లో షాట్స్ ఆడగలిగే సామర్థ్యం కలవాడు. టీ20ల్లో ఎలాంటి బౌలర్‌నైనా నిర్భయంగా ఎదురుకోగల సత్తా సూర్యకు ఉంది. అంతే కాదు టీమిండియా టీ20 కెప్టెన్సీ అయిన తర్వాత కూడా సూర్య తన బ్యాటింగ్ పవర్ తగ్గలేదన్న విషయం ఇక్కడ గమనించాలి.
టీ20 ఫార్మాట్ లో సూర్యకుమార్ యాదవ్ గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. హిట్టింగ్ చేసే ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్ లా నిలకడగా ఆడటం చాలా అరుదు. ఐపీఎల్‌లో చాలా కాలంగా అదరగోడుతున్న సూర్య 2021లో భారత జట్టులోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు 76 మ్యాచ్‌ల్లో 168కి పైన స్ట్రైక్ రేట్ తో 2569 పరుగులు చేశాడు. 2024 టీ20 ప్రపంచకప్‌లో భారత్ కు టైటిల్ అందించడంలో సూర్య పట్టిన క్యాచ్ టర్నింగ్ పాయింట్ అయింది. బౌండరీ లైన్ దగ్గర సూర్యకుమార్ యాదవ్ పట్టిన అద్భుత క్యాచ్ భారత్‌కు టైటిల్ అందేలా చేసింది. రోహిత్ శర్మ %ట%20 నుండి రిటైర్ అయిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ భారత %ట%20 కెప్టెన్సీని పగ్గాలు చేపట్టాడు. సూర్య నాయకత్వంలో టీమిండియా మంచి ప్రదర్శన చేస్తోంది. శ్రీలంకలో టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత్.. దక్షిణాఫ్రికాలో కూడా అదే ఫీట్‌ను పునరావృతం చేసేందుకు ప్రయత్నిస్తోంది. తొలి మ్యాచ్‌లో 61 పరుగుల తేడాతో గెలిచిన భారత్ రెండో మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ ప్రయత్నిస్తోంది.

## బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ.. విరాట్ -
# రోహిత్ ఫామ్‌పై మైండ్ గేమ్ స్టార్ట్

ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్ జరగబోతోంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని మూడోసారి ఆసీస్ గడ్డపై దక్కించుకోవాలనే లక్ష్యంతో టీమ్‌ఇండియా అక్కడికి వెళ్లింది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు విరాట్ కోహ్లీ ఫామ్‌పై అభిమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్లు ఇప్పటికే భారత ద్వయంపై మైండ్‌గేమ్ స్టార్ట్ చేశారు. మొన్న కోహ్లీ ఫామ్‌పై స్పందించిన రికీ పాంటింగ్‌కు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కౌంటర్ ఇచ్చాడు. తాజాగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ కెర్రీ ఓ కీఫె కూడా ఇదే బాటలోకి వెళ్లాడు. విరాట్‌పై ప్రశంసలు కురిపిస్తూనే.. బ్యాటింగ్‌లో బలహీనంగా కనిపిస్తున్నాడని వ్యాఖ్యానించాడు. రోహిత్‌ను లక్ష్యం చేసుకొని ఆసీస్ బౌలర్లు బౌలింగ్ చేస్తారని కీఫె వెల్లడించాడు. "రోహిత్ తొలి టెస్టుకు మిస్ అవుతాడని తెలుస్తోంది. అతడు భారత జట్టు సారథి. ఎప్పుడు బరిలోకి దిగినా ఆస్ట్రేలియా బౌలర్లు మిస్పైల్‌లా దూసుకుపోయే అతడికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తారు. ఈ సిరీస్ రోహిత్‌కు కష్టంగా మారే అవకాశం ఉంది. ఇక కోహ్లీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు. గత కొన్నేళ్లుగా ఆసీస్‌ను కలవరపెట్టిన బ్యాటర్. అయితే, ఇప్పుడీ కింగ్ కాస్త బలహీనంగా అనిపిస్తున్నాడు. ఈ సిరీస్‌ను కోహ్లీ ఎలా ముగిస్తాడో చూడాలని ఆత్రుతగా ఉంది. ఒకవేళ అతడు ఆధిపత్యం ప్రదర్శించాడో.. భారత్ విజేతగా నిలవడం ఖాయం" అని కీఫె తెలిపాడు.

షమీ లేకపోవడం భారత్‌కు లోటే: పాల్ ఆడమ్స్

"ఆసీస్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన జట్టులో షమీ లేడు. అతడు



గాయం కారణంగా ఫిట్‌నెస్ సాధించలేదు. ఒకవేళ షమీ కోలుకుని వస్తే ఫర్వాలేదు. రాకపోతే మాత్రం భారత్‌కు పెద్ద లోటు అవుతుంది. ఆస్ట్రేలియాపై బుమ్రాకు తోడుగా షమీ ఉంటే భారత బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుంది. ఎందుకంటే ఆసీస్ పిచ్‌లు బౌన్సీ కావడంతో పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. త్వరగా కోలుకుని వస్తాడని ఆశిస్తున్నా" అని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు పాల్ ఆడమ్స్ వ్యాఖ్యానించాడు. చాలా రోజుల తర్వాత షమీ మళ్లీ దేశవాళీ క్రికెట్‌లోకి అడుగు పెట్టాడు. రంజీట్రోఫీలో బెంగాల్ తరఫున ఇవాళ మ్యాచ్‌లో ఆడుతున్నాడు. ఫిట్‌నెస్ నిరూపించుకొంటే ఆసీస్ కనీసం రెండో టెస్టుకైనా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## వరుస సెంచరీలు.. చరిత్ర సృష్టించిన సౌతాఫ్రికా ప్లేయర్

మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో హెూబర్ట్ హరికేన్స్ ఓపెనర్, సౌతాఫ్రికా ప్లేయర్ లిజెల్ లీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతుంది. ప్రస్తుత ఎడిషన్‌లో అరివీర భయంకమైన ఫామ్‌లో ఉన్న లీ..
వరుసగా రెండు మ్యాచ్‌ల్లో రెండు విధ్వంసకర సెంచరీలు చేసింది. తొలుత పెర్త్ స్కార్చర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో? 75 బంతుల్లో అజేయమైన 150 పరుగులు (12 ఫోర్లు, 12 సిక్సర్లు) చేసిన లీ.. తాజాగా అడిలైడ్ స్ట్రయికర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో మరో మెరుపు సెంచరీతో (59 బంతుల్లో 103బీ 13 ఫోర్లు, 4 సిక్సర్లు) విజృంభించింది. తద్వారా మహిళల బిగ్‌బాష్ లీగ్ చరిత్రలో వరుసగా రెండు మ్యాచ్‌ల్లో రెండు సెంచరీలు చేసిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది.

కొడితే బ్యాట్ విరిగిపోయింది..!

ఈ మ్యాచ్‌లో లిజెల్ కొట్టిన ఓ షాట్‌కు బ్యాట్ విరిగిపోయింది. ఓర్లా వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ రెండో బంతికి లిజెల్ క్రీజ్ వదిలి ముందుకు వచ్చి భారీ షాట్ ఆడింది. ఈ షాట్‌కు బ్యాట్ విరిగిపోయినప్పటికీ బంతి బౌండరీని క్లియర్ చేసింది.
మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హరికేన్స్.. లిజెల్ మెరుపు సెంచరీతో విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 191 పరుగుల భారీ స్కోర్ చేసింది. లిజెల్‌కు నికోలా క్యారీ (46 బంతుల్లో 64 నాటౌట్‌బీ 7 ఫోర్లు, సిక్స్) సహకరించింది. హరికేన్స్ ఇన్నింగ్స్‌లో వ్యాట్ హాడ్జ్ డకౌట్ కాగా.. కెప్టెన్ ఎలైస్ విల్లాని 14 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 23 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. అడిలైడ్ బౌలర్లలో మెగాన్ షట్‌కు ఓ




వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో లిజెల్ రనౌటయ్యింది.
అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన అడిలైడ్ స్ట్రయికర్స్ 15 ఓవర్ల అనంతరం మూడు వికెట్ల నష్టానికి 112 పరుగులు చేసింది. స్మృతి మంధన (32 బంతుల్లో 51బీ 6 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు అర్ధ సెంచరీతో కదంతొ?క్కగా.. కేటీ మ్యాక్ 14, తహిళ మెక్‌గ్రాత్ 4 పరుగులు చేసి ఔటయ్యాడు. లారా వోల్వార్ట్ (25), బ్రిడ్జెట్ ప్యాటర్సన్ (11) క్రీజ్‌లో ఉన్నారు. హరికేన్స్ బౌలర్లలో మోల్లీ స్ట్రానో, లారెన్ స్మిత్, యామీ స్మిత్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో అడిలైడ్ గెలవాలంటే 30 బంతుల్లో మరో 80 పరుగులు చేయాల్సి ఉంది. చేతిలో 7 వికెట్లు ఉన్నాయి.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025..
# పీసీబీ నిర్ణయానికే పాక్ ప్రభుత్వం మద్దతు..!

ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని పాకిస్థాన్ నిర్వహిస్తుందా? వేరే దేశానికి అతిథ్య హక్కులు వెళ్లిపోతాయా? అనేది ఇప్పుడందరి మదిలో ఉన్న సందేహం. ఎందుకంటే పాక్‌కు భారత్ వెళ్లడం అసాధ్యం. హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించాలని ఇప్పటికే పీసీబీకి ఐసీసీ సూచించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం అందుకు ససేమిరా అని పట్టుదల ప్రదర్శిస్తోంది. ఇదే విషయాన్ని తమ ప్రభుత్వానికి కూడా నివేదించింది. తాజాగా వస్తున్న వార్తల ప్రకారం పాక్ ప్రభుత్వం కూడా పీసీబీకి అనుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆతిథ్యమిస్తే.. ఒక్క మ్యాచ్ కూడా బయట దేశాల్లో నిర్వహించొద్దని స్పష్టం చేసినట్లు సమాచారం. స్వదేశంలోనే టోర్నీ మొత్తం జరగాలని పాక్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

పాక్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగేనా!

"మా ప్రభుత్వం నుంచి మాకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఒక్క మ్యాచ్ కూడా బయటకు వెళ్లేందుకు అనుమతించే ప్రసక్తే లేదు. మేం ఇప్పటికే మా వైఖరి చెప్పాం. భారత్ నిర్ణయం ఏంటో మాకు ఐసీసీ తెలియజేసింది. ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించే హక్కులు మాకే ఉన్నాయి. పాక్ ఆవల ఒక్క మ్యాచ్‌ను కూడా నిర్వహించం" అని పీసీబీ



వర్గాలు తెలిపాయి. ఒకవేళ ఇదే పట్టుదలతో పీసీబీ ఉంటే మాత్రం ఐసీసీ హెూస్ట్ అవకాశాన్ని మరో దేశానికి అప్పగిస్తుందని వార్తలు వస్తున్నాయి. భారత్ లేకుండా మెగాటోర్నీ నిర్వహిస్తే ఆర్థికంగా ఇబ్బందులు తప్పవని పాక్‌తోపాటు ఐసీసీకీ తెలుసు. భారత్ - పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌ను చూసేందుకు ప్రపంచంలోని క్రికెట్ అభిమానులు భారీగా ఆసక్తిగా చూపిస్తారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పంపించిన ముసాయిదా షెడ్యూల్‌లోనూ దాయాది జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కష్టమే..

నవంబర్ 24, 25 తేదీల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం జరగనుంది. మూడేళ్ల పాటు ఆటగాళ్లను దక్కించుకొనేందుకు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి. వేలం కోసం క్రికెట్ అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఏ ప్లేయర్ ఎంత మొత్తం దక్కించుకుంటాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే రిటెన్షన్ ప్రక్రియ ముగియగా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకుంది. ప్రస్తుతం సన్‌రైజర్స్ వద్ద రూ.45 కోట్లు మాత్రమే ఉన్నాయి. ఈ సొమ్ముతో నాణ్యమైన భారత క్రికెటర్లను దక్కించుకోవడం సన్‌రైజర్స్‌కు చాలా కష్టమని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. ఈసారి ఓవర్సీస్ ప్లేయర్లకు నిరాశ తప్పదన్నాడు. ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్లో మాట్లాడుతూ 'రిటెన్షన్ అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్ద కేవలం రూ.45 కోట్లు మాత్రమే ఉన్నాయి. విదేశీ ఆటగాళ్ల హెన్రిచ్ క్లాసెన్ (23 18 కోట్లు), పాట్ కమిన్స్ (18 కోట్లు), ట్రావిస్ హెడ్ (14 కోట్లు) కోసం భారీగా వెచ్చించింది. ఈ ముగ్గురు ప్రతి మ్యాచ్ తుది జట్టులో ఉంటారు. అభిషేక్ శర్మ, నీతిశ్ కుమార్ కోసం రూ.20 కోట్లు ఖర్చు చేసింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**